0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 08 విశాఖపట్నం, 06 అక్టోబరు 2023 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వై.ఎస్.ఆర్ చేయూత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వై.ఎస్.ఆర్ చేయూత, అమ్మవడి, ఆసరా వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు, రాష్ట్రంలో ఇళ్ల పట్టాలను కూడా వారి పేరునే ఇవ్వడం జరుగుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి గుడివాడ అమరనాథ్ తెలిపారు. గురువారం ఉదయం స్థానిక హెూటల్‌లో జరిగిన మహిళా పారిశ్రామిక వేత్తల వర్క్ షాప్‌కు మంత్రి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలో పారిశ్రామికాభివృద్ధి జరుగుతోందని, మహిళా పారిశ్రామిక వేత్తలకు అవసరమైన అన్ని విధాల పూర్తి సహాయ సహకారాలను అందించడం జరుగుతోందన్నారు. మహిళలు వివిధ వ్యాపార రంగాలలో విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 36 ఇన్క్యుబేషన్ సెంటర్లు ఉన్నాయని, ఎంటర్ ప్రిన్యూర్స్ అభివృద్ధికి విజయ వంతం కావడానికి, మెంటారింగ్ మరియు నెట్ వర్కింగ్ ముఖ్యమైన అంశాలని వివరించారు. వారికి వ్యాపార రంగానికి చెందిన నాలెడ్జి మరియు మార్కెటింగ్ నైపుణ్యాలలో శిక్షణ అవసరమన్నారు. విభిన్న ఆలోచనలతో ముందుకు వచ్చి వివిధ రంగాలలో వ్యాపారాలను నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో మూడు

(మిగతా 2లో)

## 5,000 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మోదీ




**విజయవాడ, (పీఐబీ):** రహదారులు, రైలు మార్గాలు, విమానయానం, ఆరోగ్యం మరియు ఉన్నత విద్య వంటి రంగాలలో సుమారు 5,000 కోట్ల రూపాయల విలువైన అనేక ప్రాజెక్టులకు రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేయడంతో పాటు, వాటిని దేశ ప్రజలకు అంకితమిచ్చారు. ఆ ప్రాజెక్టులలో ఎయిఐఎమ్ఎస్, జోధ్‌పూర్‌లో 350 పడకలతో కూడిన ట్రామా సెంటర్ ఎండ్ క్రిటికల్ కేయర్ హాస్పిటల్ బ్లాకుకు ప్రధాన మంత్రి - ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిశన్ (పిఎమ్-ఎబిహెచ్ఐఎమ్)మ్‌లో భాగంగా నిర్మాణం కానున్న 7 క్రిటికల్ కేయర్ బ్లాకులు, జోధ్‌పుర్ విమానాశ్రయంలో క్రొత్త టర్మినల్ బిల్డింగు అభివృద్ధి వంటివి కొన్ని. ఆయన ఐఐటి, జోధ్ పుర్ కేంపస్‌ను మరియు రాజస్థాన్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో ఉన్నతీకరణ పూర్తి అయినటువంటి మౌలిక సదుపాయలను దేశ ప్రజలకు అంకితం చేశారు. అనేక రహదారి అభివృద్ధి సంబంధి ప్రాజెక్టులను శంకుస్థాపన చేయడంతో పాటు 145 కిలో మీటర్‌ల పొడవైన డెగానా - రాయ్ కా బాగ్ మరియు 58 కిమీ పొడవైన డెగానా- కుచామన్ సిటీ రైలు లైను లను వాటి డబ్లింగు పనులు పూర్తి కావడంతో దేశ ప్రజలకు అంకితం చేశారు. రెండు క్రొత్త


(మిగతా 2లో)

## చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటిషన్లపై విచారణ వాయిదా

విజయవాడ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెదేపా అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్, సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. శుక్రవారం మధ్యాహ్నం ఇరుపక్షాల వాదనలు వింటామని ఏసీబీ కోర్టు వెల్లడించింది. ఈ రెండు పిటిషన్లపై రెండు రోజులపాటు సుదీర్ఘంగా వాదనలు కొనసాగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఇరువురి వాదనలు విన్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

ప్రమోద్‌కుమార్ దూబే వాదిస్తూ స్కిల్ కేసుతో చంద్రబాబుకు సంబంధం లేదని అన్నారు. రెండేళ్ల తర్వాత రాజకీయ కారణాలతో ఈ కేసులో ఇరికించారని కోర్టుకు వివరించారు. “డిజైన్ టెక్ సంస్థతో ఇతర సంస్థలు ఒప్పందం చేసుకున్నాయి. చంద్రబాబు సీఎం హెూదాలో మాత్రమే నిధులు మంజూరు చేశారు. ఒప్పందం ప్రకారం 40 సెంటర్లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా 2లక్షల మందికి పైగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించారు. అంతా ఓపెన్‌గానే జరిగింది.

(మిగతా 2లో)



## ఇప్పుడు 2014లో ఉన్న ధరలకే గ్యాస్ సిలిండర్లు

దసరా, దీపావళికి పండుగలకు ముందు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. ముఖ్యంగా ఉజ్వల పథకం (ఎల్‌పిజి సిలిండర్‌పై సబ్సిడీ) లబ్ధిదారులకు పెద్ద బహుమతిని అందిస్తూ నిర్ణయం తీసుకుంది. ఉజ్వల పథకం లబ్ధిదారులకు సబ్సిడీ సిలిండర్‌పై రూ.200 నుంచి రూ.300కి పెంచుతున్నట్లు మోదీ ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్ర

(మిగతా 2లో)



## ‘మేలుకో తెలుగోడా’- నారా భువనేశ్వరి బస్సు యాత్ర



తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును నిరసిస్తూ ఆయన సతీమణి నారా భువనేశ్వరి మరో ఆందోళనకు సిద్ధమవుతున్నారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నారా భువనేశ్వరి రాజమండ్రిలో నిరాహార దీక్ష చేపట్టిన విషయం తెలిసిందే. అయితే, నిరాహార దీక్షలు కాకుండా ప్రజా క్షేత్రంలోనే తేల్చుకునేందుకు రెడీ అవుతున్నట్లుగా సమాచారం. ఇక తన తొలి అడుగును కుప్పం నుంచే మొదలు పెట్టనున్నట్లుగా తెలుస్తోంది.

కుప్పం నుంచి ‘మేలుకో తెలుగోడా’ బస్సు యాత్ర చేసే ఆలోచనలో నారా భువనేశ్వరి ఉన్నట్లు సమాచారం. బస్సుయాత్ర ప్రారంభించవచ్చన్న వార్తల నేపథ్యంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పీఎస్ మునిరత్నం ఆధ్వర్యంలో యాత్ర రూట్‌మ్యాప్‌ను బుధవారం పరిశీలించారు. కుప్పం నియోజకవర్గం లోని పలు ప్రాంతాలను పరిశీలించారు టీడీపీ నేతలు. ఆ వివరాలను టీడీపీ అధిష్ఠానానికి పంపించారు. కుప్పం ఆర్టీసీ బస్టాండు కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగసభ నిర్వహించాలని యోచిస్తున్నట్లుగా సమాచారం. అయితే, బస్సుయాత్ర తేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఏపీ, తెలంగాణ, ఢిల్లీలో దీక్షలు చేసింది తెలుగు దేశం పార్టీ శ్రేణులు. రాజమహేంద్రవరంలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి చేసిన ఒక్కరోజు నిరాహార దీక్షకు పార్టీ క్యాడర్ భారీ ఎత్తున మద్దతు పలికారు. ఏపీలో పలు చోట్ల వినూత్న రీతిలో పార్టీ శ్రేణులు దీక్షలు చేశారు. అయితే, ఆ తర్వాత పరిణామాలు ఆసక్తికరంగా మారాయి. నారా లోకేష్ ఢిల్లీలో ఉండటంతో నారా భువనేశ్వరి, నారా వారి కోడలు, బాలకృష్ణ కూతురు బ్రాహ్మణి రాజమహేంద్రవరంలోనే ఉంటున్నారు.

అంతేకాదు పార్టీ

(మిగతా 2లో)

## తారు రోడ్ల నిర్మాణానికి మేయర్ శంకుస్థాపన



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర ప్రజలకు మౌళిక వసతులు కల్పించేందుకు జగనన్న ప్రభుత్వం అనునిత్యం కృషి చేస్తుందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె 3వ జోన్ 15వ వార్డు పరిధిలోని హెచ్.బి కాలనీ, సింహాద్రిపురం నందు సుమారు రూ.97 లక్షల వ్యయంతో తారు రోడ్ల నిర్మాణానికి పార్లమెంటు సభ్యులు, తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎం.వి.వి.సత్యనారాయణ, కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్యతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరాభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందని, 15వ వార్డులో సింహాద్రిపురం ప్రాంతంలో రెండు తారు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసామని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి త్వరలోనే విశాఖ నుండి పరిపాలన సాగిస్తారని తద్వారా విశాఖ నగరంతో పాటు ఉత్తరాంధ్ర ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఇప్పటికే విశాఖ నగరంలో కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్ల ఆధునికరణ, జంక్షన్ల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు.

అనంతరం పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అనునిత్యం కృషి చేస్తున్నారని, తూర్పు నియోజకవర్గం పరిధిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ కార్యక్రమంలో అమలు చేశామని పేద ప్రజలకు అవసరమయ్యే సంక్షేమ పథకాలు వైయస్సార్ ప్రభుత్వం అందిస్తుందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైయస్సార్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ఎన్ఎల్ విశాఖలో మరో మైలురాయి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఎం. శేషాచలం, చీఫ్ జనరల్ మేనేజర్, ఏపీ టెలికాం సర్కిల్, విశాఖపట్నం బిజినెస్ ఏరియాను సందర్శించిన సందర్భంగా, బిఎస్ఎన్ఎల్ మరియు సంబంధిత ప్రాజెక్టులను గురించి గురువారం ఈ క్రింది అంశాలు విశదీకించబడ్డాయి

1. బిఎస్ఎన్ఎల్ రూ.1,50,000 కోట్ల అధీకృత మూలధన వాటా మరియు రూ.65,870 కోట్ల చెల్లింపు మూలధనాన్ని కలిగి ఉన్న 100% భారత ప్రభుత్వ యాజమాన్యంలోని ప్రభుత్వ రంగ సంస్థ.

2. బిఎస్ఎన్ఎల్ వైర్లైన్ (కాపర్ & ఫైబర్), జిఎస్ఎం (3+&4జి), బ్రాడ్ బ్యాండ్ & ఎఫ్‌టిటిహెచ్ ద్వారా ఇంటర్నెట్, మరియు ఎంటర్ ప్రైజ్ సేవలపై టెలికాం సేవలను అందిస్తుంది.

3. గత మూడు సంవత్సరాలలో, విఆర్ఎస్ తర్వాత ఉద్యోగి ఖర్చు అత్యంత ప్రభావవంతంగా మలచుకోబడింది. 4జి సేవలు అందుబాటులో లేనప్పటికీ ఆదాయాలు నిలకడగా ఉన్నాయి.

4. బిఎస్ఎన్ఎల్ గత మూడు సంవత్సరాల నుండి సానుకూల EBITA ని కొనసాగిస్తోంది.

5. బిఎస్ఎన్ఎల్ ఆదాయాలు 19,000 కోట్లను దాటాయి, ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 14% ఎక్కువ.

6. బిఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ 700 కోట్ల ఆదాయాన్ని కలిగి ఉంది, ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 10% ఎక్కువ.

7. బిఎస్ఎన్ఎల్ తీసుకున్న అనేక చర్యలు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బిఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్ ఆదాయాలు 1000 కోట్లను దాటేందుకు భరోసా ఇవ్వబోతున్నాయి.

**బలాలు:-** బిఎస్ఎన్ఎల్ (మొత్తం) VSP BA 20 లక్షలు అందుకున్న పునరుద్ధరణ ప్యాకేజీ, కఠినమైన పోటీని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉంది.

50 లక్షలు, 25,000, 2756,

19 లక్షలు, 26,827, 13,000, 1556, నార్టో మెడ్ వద్ద కూర్చున్నాడు.

మిల్క్‌షేక్ బిఎస్ఎన్ఎల్ మరియు సంబంధిత ప్రాజెక్టులను గురించి 05.10.2023న ఈ క్రింది అంశాలు విశదీకించబడ్డాయి:- 1. బిఎస్ఎన్ఎల్ రూ.1,50,000 కోట్ల అధీకృత మూలధన వాటా మరియు రూ.65,870 కోట్ల చెల్లింపు మూలధనాన్ని కలిగి ఉంది.

ఎ) ఆర్మనిర్భర్ టారర్ కింద

(మిగతా 2లో)

## శాస్త్రీయ ప్రగతి ప్రపంచ గతిని మార్చేస్తోంది



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శాస్త్ర, సాంకేతక ప్రగతి ప్రపంచ గతిని మార్చేసిందని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు-2023లో భాగంగా షార్-ఇస్రో, రఘు విద్యా సంస్థలు రఘు ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురువారం మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గుడివాడ అమర్‌నాథ్ మాట్లాడుతూ ఇస్రో-షార్ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నాయన్నారు. చంద్రయాన్ విజయవంతం కావడంతో ప్రపంచ దేశాలన్నీ భారతదేశం వైపు చూస్తున్నాయని అన్నారు. ఈ ప్రయోగంతో భారతదేశ సాంకేతికత ఎంత గొప్పదో ప్రపంచానికి అర్థమైందని అన్నారు. చంద్రయాన్ ప్రయోగం ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీహరికోట నుంచి జరగటం ఎంతో గర్వకారణంగా ఉందని ఆయన అన్నారు. సైన్సు ప్రశ్నలను సంధిస్తుందని, ప్రయోగాల ద్వారా సమాధానం రా పట్టుకోవాలని మంత్రి అమర్నాథ్ అన్నారు. మూడు దశాబ్దాల కిందట కేవలం ల్యాండ్ లైన్ ఫోన్ మాత్రమే ఉండేదని. ఇప్పుడు సెల్ ఫోన్లు ప్రపంచ గతినే మార్చేసేయని ఆయన అన్నారు. అంతరిక్ష ప్రయోగాలకు ప్రాధాన్యత పెరుగుతున్న ఈ నేపథ్యంలో, ఈ రంగంలో స్పేస్ ఎంటర్ప్యూనర్స్

(మిగతా 2లో)

# ద్రోణంరాజు కుటుంబాన్ని పరామర్శించిన వై.వి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మాజీ శాసనసభ్యులు మరియు మాజీ వీఎంఆర్డీఏ చైర్మన్ స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాసరావు తృతీయ వర్థంతిని పురస్కరించుకుని ఉమ్మడి విశాఖ జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ వై.వి సుబ్బారెడ్డి ఈరోజు ద్రోణంరాజు శ్రీనివాస్ స్వగృహానికి విచ్చేసి ద్రోణంరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. అనంతరం ద్రోణంరాజు శ్రీవత్సవని మరియు కుటుంబసభ్యులను పరామర్శించారు. అలాగే సుబ్బారెడ్డికి ద్రోణంరాజు సత్యన్నారాయణతో ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తూ మన ముఖ్యమంత్రి వర్యులు వై. యస్ జగన్మోహన్ రెడ్డి మరియు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా ద్రోణంరాజు కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, శాసనమండలి సభ్యురాలు వరుదు కల్యాణి గారు, ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు, కార్పొరేషన్ చైర్మన్లు చొక్కాకుల వెంకటరావు, జాన్ వెస్లీ, పిల్లి సుజాత, జీవీఎంసీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబు పై అక్రమ కేసులు ఎత్తివేసే వరకు టీడీపీ పోరాటం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లాలో స్పందన కార్యక్రమానికి అసలు స్పందనే లేదు అని, సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌కి అర్జీ పెట్టినా స్పందన లేదు అని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ గారు ఆరోపించారు. జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో సమస్యలు చెప్పినా ఫలితం లేదని ప్రజలు గగ్గోలు పెడుతున్నారు అని అన్నారు. నియోజకవర్గంలో 6వేల పింఛన్లు తొలగించి మంత్రి గుడివాడ అమర్నాథ్ అనకాపల్లి ప్రజలకి కానుకగా ఇచ్చారని అన్నారు. ఒక పక్క దివ్యాంగుల పింఛన్లు పోతున్నా మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పందించక పోవడం దారుణం అని అన్నారు.టీడీపి అధికారంలోకి రాగానే తొలగించిన పింఛన్లను పునరుద్ధరిస్తాం అని హమి ఇచ్చారు. ఈ రోజు అనకాపల్లి పట్టణం, జీవీఎంసీ 82వ వార్డు, నరసింగరావు పేట, చవితిని వీదిలలో వార్డు ఇంచార్జీ పోలారపు త్రినాధ్ ఆధ్వర్యంలో జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు నాయుడుపై వైకాపా ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ప్రజలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కొంతమంది మహిళలు, దివ్యాంగులు తమ పింఛన్లు తొలగించారని వారికి తెలియజేశారు. 250 రూపాయిల నుండీ దివ్యాంగులకు 3వేల రూపాయిలు చేసిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. రాష్ట్రంలో జగన్ రెడ్డి సృష్టిస్తున్న విధ్వంసాలను అడ్డుకుంటూన్నందుకే చంద్రబాబు పై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాకు డిపాజిట్లు కూడా రావాని హెచ్చరించారు. చంద్రబాబు పై అక్రమ కేసులు ఎత్తివేసే వరకు టీడీపీ పోరాటం ఆగదనీ హెచ్చరించారు. రాష్ట్రంలోని కళ్ళన్ని చంద్రబాబు నాయుడు రాకకోసం ఎదురు చూస్తున్నాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మళ్ళ సురేంద్ర, మాదంశెట్టి నీలబాబు, ఆళ్ల రామచంద్రా రావు, ఆకుల నానాజీ, సూరి సతీశ్ కుమార్, దనా విష్ణు చౌదరి, పీలా లోకేష్,జనసేన నాయకులు తాడి రామకృష్ణ, గైపురి త్రినాధ్, పైలా గోపీ, దొడ్డి సంతోష్, నూకరాజు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం వై.ఎస్.ఆర్ చేయూత

ప్రాంతాలు, విశాఖ, విజయవాడ, తిరుపతి పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నాయని నాస్కామ్ పేర్కొందన్నారు. కొత్తగా పారిశ్రామిక రంగంలో అడుగు పెట్టిన వారు ఎన్నో అపజయాలను ఎదుర్కొంటారని, అయితే వారు దానిని వారు పాఠాలు అనుకొని ముందుకు సాగి విజయాలను స్వంతం చేసుకోవాలన్నారు. వివిధ రంగాలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఉందని, భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాలలో రాణిస్తూ ముందుకు సాగుతారని తెలిపారు.

కోనశశిధర్, కార్యదర్శి మాట్లాడుతూ మహిళా పారిశ్రామిక వేత్తలతో వర్కషాప్ నిర్వహించడం ఎంతో అభినందనీయ మన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పరిశ్రమల శాఖా మంత్రి ఆదేశాలు, సూచనలతో రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, అభివృద్ధి ఎంతగానో జరుగుతోందన్నారు. ఎక్కడైనా మహిళలు ఫౌండర్స్ గా ఉన్న చోటు అభివృద్ధి ఉంటుందన్నారు. పారిశ్రామిక రంగంలో ఎన్నో ఛాలెంజెస్ ఉంటాయని, పెట్టుబడులు, సాంకేతికత, శిక్షణ తదితర అంశాలలో సమస్యలను అధిగమించాల్సి ఉంటుందన్నారు. సాంకేతికపరిజ్ఞానంతో వ్యాపారంలో అభివృద్ధి సాధించవచ్చన్నారు. మన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో ఎ.పి ఇన్నోవేటివ్ సొసైటి క్రింద ఎన్నో ప్రణాళికలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో పారిశ్రామిక వేత్తల కోసం 65వేల చదరపు అడుగుల స్థలం అందుబాటులో ఉందన్నారు. ఎ. పి స్టార్టప్ పోర్టల్‌లో అన్ని అంశాలు ఉంటాయన్నారు.

వ్యాపారంలో రాణించాలంటే మంచి ఆలోచన కలిగి, బిజినెస్ స్కిల్స్, స్పీకింగ్ నైపుణ్యాలు కలిగి ఉండాలన్నారు. ప్రపంచం ఎంతో వేగంగా కదులుతోందని, కొత్తగా ఆలోచనలు చేసి నూతన విదానాలలో వ్యాపారాలను ప్రారంభించాలన్నారు. ప్రతి అంశం, విషయంలో వ్యాపార అవకాశాలు ఉంటాయని వాటిని వెతికి పట్టుకుని ముందుకు సాగాలన్నారు. అవకాశాలు పట్టణ, గ్రామీణ తేడాలు ఉండవని అందరికి సమానంగా ఉంటాయన్నారు .

తదుపరి మంత్రి సమక్షంలో కోన శశిధర్, కార్యదర్శి పలువురు పారిశ్రామిక వేత్తలతో ఎం ఓ యు లను కుదుర్చు కున్నారు.

అంతకు ముందు మంత్రి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఎంఓయూ వివరాలు:** 1 ఎడ్వంచర్ స్కూల్ ప్రైవేట్ లిమిటెడ్, 2 ఎన్జెనీ వెంచర్స్ ప్రవేట్ లిమిటెడ్, 3 హెడ్ స్టార్ట్ నెట్ వర్క్ ఫౌండేషన్, 4 వుయ్ ఫౌండర్ సర్కిల్ ప్రవేట్ లిమిటెడ్.

తదితర కంపెనీలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఎం ఓ యులు చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో లక్ష్మి ముక్కవిల్లి, ప్రెసిడెంట్, ఐటాప్ సంజీవ్ మల్హోత్రా, సి.ఇ ఓ, నాస్ కామ్ యశోధరా బజోరియా, నీతి ఆయోగ్ మెంబర్ డా.సురేష్ బాతా అడిషనల్ డైరక్టర్, ఎస్.టి.పి.ఐ, విశాఖపట్నం సుధా, డెవెలప్మెంట్ ఇంజనీరు, ఎన్ ఆర్.డి.సి పలువురు మహిళా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు.

### 5,000 కోట్ల రూపాయిల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మోదీ

ట్రేన్ సర్వీసులకు నరేంద్ర మోదీ ఆకుపచ్చజెండాను చూపి వాటి ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆ రైళ్లు ఏవేవంటే అవి జైసల్ మేర్‌ను ఢిల్లీతో కలిపే రుణిచా ఎక్స్‌ప్రెస్, ఇంకా మార్ వాడ్ జంక్శనును, ఖాంబ్ ఘాట్ ను కలిపే ఒక క్రొత్త హెరిటేజ్ ట్రేన్.

సభికులను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, వీర్ దుర్గాదాస్ పుట్టిన గడ్డకు ప్రణామాన్ని ఆచరించి, శ్రద్ధాంజలి ఘటించారు. ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయాసల ఫలితాల ను ఈ రోజున ప్రారంభించుకొంటున్న ప్రాజెక్టులను చూసి తెలుసుకోవచ్చును అని ఆయన స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుల కు గాను రాజస్థాన్ ప్రజలకు అభినందనలను తెలియజేశారు.

దేశం యొక్క పరాక్రమం, సమృద్ధి మరియు సంస్కృతిలు కానవచ్చే ప్రాచీన భారతదేశం యొక్క వైభవాన్ని రాజస్థాన్ రాష్ట్రంలో చూడవచ్చును అని ప్రధాన మంత్రి అన్నారు. ఇటీవల జోధ్‌పుర్‌లో జరిగిన ఎన్నో ప్రశంసలు పొందిన జి-20 సమావేశాన్ని కూడా ఆయన ఈ సందర్భంలో గుర్తుకు తెచ్చారు. సన్‌సిటీగా ప్రసిద్ధికెక్కిన జోధ్‌పుర్ దేశంలోని యాత్రికులకే కాక ప్రపంచ దేశాల యాత్రికులకు కూడా ఆకర్షణగా నిలుస్తోంది అని ఆయన నొక్కిపలికారు. "భారతదేశం యొక్క గత కాలపు వైభవానికి ప్రాతినిధ్యం వహిస్తున్నటు వంటి రాజస్థాన్ భారతదేశం యొక్క భవిష్యత్తు కు సైతం ప్రాతినిధ్యం వహించడం ముఖ్యం. ఇది ఎప్పుడు జరుగుతుంది అంటే మేవాడ్ నుండి మార్ వాడ్ వరకు యావత్తు రాజస్థాన్ అభివృద్ధిలో క్రొత్త శిఖరాలను అందుకొన్నప్పుడు, ఇక్కడ ఆధునిక మౌలిక సదుపాయాలు కొలువుదీరినప్పుడూను." అని ప్రధాన మంత్రి అన్నారు.

బీకానేర్ మరియు బాడ్‌మేర్‌ల గుండా సాగిపోయేటటువంటి జామ్ నగర్ ఎక్స్ ప్రెస్ వే, ఇంకా దిల్లీ ముంబయు ఎక్స్ ప్రెస్ వేలు రాజస్థాన్ లోని అత్యంత ఆధునికమైన సాంకేతిక విజ్ఞానం తో జతపడ్డ మౌలిక సదుపాయాలకు ఉదాహరణలుగా ఉన్నాయని ఆయన అన్నారు.

ఈ సంవత్సరం లో రాజస్థాన్ లో రైల్ వేలకు దాదాపుగా 9500 కోట్ల రూపాయల బడ్జెటు ను కేటాయించడమైంది. అది మునుపటి ప్రభుత్వాల సరాసరి బడ్జెటు కంటే 14 రెట్లు ఎక్కువ గా ఉంది అని ప్రధాన మంత్రి తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం 2014వ సంవత్సరం వరకు చూసుకొంటే రాజస్థాన్ లో 600 కి.మీ. మేరకు రైలు మార్గాల విద్యుదీకరణ జరగగా, ప్రస్తుత ప్రభుత్వం గడచిన తొమ్మిది సంవత్సరాల లో ఇప్పటికే 3,700 కి.మీ.కి పైచిలుకు రైలు మార్గాలను విద్యుదీకరించింది అని ప్రధాన మంత్రి చెప్పారు. "ఈ రైలు పట్టాల మీదుగా డీజిల్ ఇంజిన్ రైళ్ళ కు బదులు ఇప్పుడు విద్యుత్తు తో నడిచే రైళ్ళు పరుగులు పెడతాయి" అని ఆయన అన్నారు. ఇది కాలుష్యాన్ని తగ్గించడం లో సహాయకారి కావడంతో పాటుగా రాష్ట్రంలో గాలిని స్వచ్ఛంగా కూడాను ఉంచుతుంది అని ఆయన అన్నారు. అమృత్ భారత్ స్టేశన్ స్కీము లో భాగంగా 80 కి పైగా రేల్ వే స్టేశన్ లను రాజస్థాన్ లో సరిక్రొత్త గా తీర్చిదిద్దడం జరుగుతోంది అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం లో విమానాశ్రయాల అభివృద్ధి మాదిరి గానే పేదలు తరచుగా రాకపోకల ను సాగించే రేల్ వే స్టేశన్‌లను పునరభివృద్ధి పరచాలని ప్రభుత్వం కంకణం కట్టుకొందని ఆయన పునరుద్ఘాటించారు. జోధ్ పుర్ రేల్ వే స్టేశన్ పునరభివృద్ధి పనులకు శంకుస్థాపన జరిగిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

ఈ రోజున చేపట్టిన రైలు రంగ ప్రాజెక్టులు మరియు రహదారి రంగ ప్రాజెక్టులు రాష్ట్రంలో అభివృద్ధి గతికి వేగాన్ని జత చేస్తాయి అని ప్రధాన మంత్రి నొక్కి చెప్పారు. రైలు మార్గాల డబ్లింగుతో రైళ్ళలో ప్రయాణించేందుకు పడుతున్న కాలం తగ్గుతుంది అని ఆయన తెలిపారు. జైసల్ మేర్, దిల్లీల మధ్య రుణిచా ఎక్స్ ప్రెస్‌కు, మరి అలాగే మార్ వాడ్ జంక్శన్, ఖాంబ్లీ ఘాట్‌ల మధ్య ఒక క్రొత్త హెరిటేజ్ ట్రేన్‌కు ఈ రోజు న ప్రారంభోత్సవం జరపడాన్ని గురించి ఆయన ప్రస్తావించారు. ఈ రోజున మూడు రోడ్డు ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం గురించి, అలాగే జోధ్ పుర్ విమానాశ్రయంలో క్రొత్త టర్మినల్ బిల్డింగ్ అభివృద్ధి గురించి కూడా ఆయన మాట్లాడారు. ఈ రోజున ఆరంభించిన ప్రాజెక్టు లు క్రొత్త ఉపాధి అవకాశాల ను కూడా కల్పించడంతో పాటుగా ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ పటిష్టాని కి కూడా దోహదం చేస్తాయని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. అంతేకాకుండా ఈ ప్రాజెక్టు లు రాష్ట్రం లో పర్యటన రంగానికి సరిక్రొత్త శక్తిని కూడా ప్రసాదిస్తాయని ఆయన అన్నారు.

వైద్య విద్య లోను, ఇంజినీరింగ్ విద్యలోను రాజస్థాన్‌కు ఉన్నటువంటి ప్రత్యేకమైన స్థానాన్ని ప్రధాన మంత్రి జ్ఞప్తికి తెస్తూ, కోటా యొక్క తోడ్పాటు ను గురించి ప్రస్తావించారుబీ విద్యకు తోడు వైద్యం మరియు ఇంజినీరింగ్‌ల నిలయంగా రాజస్థాన్ మారింది అన్నారు. ఎఐఐఎమ్ఎస్, జోధ్‌పుర్‌లో ట్రామా, ఇమర్ జన్సి ఎండ్ క్రిటికల్ కేయర్ సంబంధి సదుపాయాలను అభివృద్ధి పరచడం జరుగుతుంది. మరి రాజస్థాన్ నలుమూలలా ప్రధాన మంత్రి- ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ మిశన్ (పిఎమ్- ఎబిహెచ్ఐఎమ్) లో భాగంగా 7 క్రిటికల్ కేయర్ బ్లాకులను సిద్ధం చేయడం జరుగుతోంది అని ఆయన అన్నారు. "దేశంలో అగ్రగామి సంస్థల సరసన ఎఐఐఎమ్ఎస్, జోధ్ పుర్ మరియు ఐఐటి, జోధ్ పుర్ లు నిలవడం చూసి నేను సంతోషిస్తున్నాను" అని ఆయన అన్నారు. "ఎఐఐఎమ్ఎస్ మరియు ఐఐటి, జోధ్ పుర్ లు వైద్య సంబంధి సాంకేతిక విజ్ఞానం రంగంలో క్రొత్త అవకాశాల విషయంలో శ్రమించడం మొదలు పెట్టాయి. రోబోల సాయంతో చేసే శస్త్ర చికిత్సలు వంటి హై-టెక్ మెడికల్ టెక్నాలజీ భారతదేశాని కి పరిశోధన మరియు పరిశ్రమల రంగంలో క్రొత్త శిఖరాల ను అందించనుంది. ఇది వైద్య ప్రధానమైన పర్యటన లకు కూడా ప్రోత్సాహాన్ని ఇస్తుంది." అని ఆయన అన్నారు.

"ప్రకృతి ని మరియు పర్యావరణాన్ని ప్రేమించే వ్యక్తుల కు నిలయంగా రాజస్థాన్ ఉంది" అని ప్రధాన మంత్రి అన్నారు. గురు జంబేశ్వర్‌కి, ఇంకా బిష్ణోయీకి చెందిన సముదాయాలు ఇక్కడ శతాబ్దాల తరబడి మనుగడ సాగించాయి అని ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రకటించారు. ఈ వారసత్వాన్ని ఆధారం గా చేసుకొని భారతదేశం ప్రస్తుతం యావత్తు ప్రపంచానికి మార్గదర్శకత్వం వహిస్తున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందినటువంటి ఒక దేశంగా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ ప్రయాసల పట్ల ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ, రాజస్థాన్ అభివృద్ధి తోనే భారతదేశం యొక్క అభివృద్ధి ముడిపడి ఉంది అన్నారు. "మనం అందరం కలిసికట్టుగా రాజస్థాన్‌ను అభివృద్ధి పరచి, సమృద్ధంగా తీర్చిదిద్దాలి" అని చెప్తూ, నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

### చంద్రబాబు బెయిల్, సీఐడీ కస్టడీ పిటీషన్లపై విచారణ వాయిదా

ఇందులో స్కామ్ ఎక్కడుంది?చంద్రబాబు పాత్ర ఏముంది? ఇది పూర్తిగా రాజకీయ కక్షతో పెట్టిన కేసు. ఆయన అవినీతి చేసినట్లు ఆధారాలు కూడా చూపించలేదు. సీఐడీ కస్టడీలో విచారణకు చంద్రబాబు సహకరించారు. మరోసారి ఆయన కస్టడీ అవసరం లేదు. విచారణ సాగదీయడానికే కస్టడీ పిటిషన్ వేశారు. చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలి" అని కోర్టును కోరారు.

సీఐడీ తరపున పొన్నవోలు వాదనలు వినిపిస్తూ ఒప్పందంలో ఉల్లంఘనలు జరిగాయన్నారు. కేబినెట్ నిర్ణయం మేరకు ఒప్పందం అమలు జరగలేదని, ఆ తప్పిదాలకు చంద్రబాబే బాధ్యత వహించాల్సి ఉందని కోర్టుకు వివరించారు. బ్యాంకు లావాదేవీలపై ఇంకా ఆయన్ను విచారించాల్సి ఉందని చెబుతూ, కస్టడీకి ఇవ్వాలని కోరారు. ఇరుపక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## ఇప్పుడు 2014లో ఉన్న ధరలకే గ్యాస్ సిలిండర్లు

ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ఉజ్వల పథకం లబ్ధిదారులకు సబ్సిడీ సిలిండర్‌పై రూ.200 నుంచి రూ.300కి పెంచుతున్నట్లు ప్రకటించారు. గతంలో ఉజ్వల పథకం కింద ఎల్పీజీ సిలిండర్‌పై రూ.200 సబ్సిడీ వచ్చేదని, అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని రూ.200 నుంచి రూ.300కి పెంచుతున్నట్లు అనురాగ్ ఠాకూర్ తెలిపారు.

ఈ సందర్భంగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందని ధర్మేంద్ర ప్రధాన్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉజ్వల లబ్ధిదారుల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మళ్లీ గ్యాస్ సిలిండర్ ధరను రూ. 100 తగ్గించారన్నారు. సబ్సిడీ ధర తగ్గించి కోట్లాది మంది తల్లులు, సోదరీమణులకు నవరాత్రి ఇతర పండుగల ఆనందాన్ని రెట్టింపు చేశారంటూ పేర్కొన్నారు. అంతకుముందు ఉజ్వల ఎల్పీజీ సిలిండర్‌పై రూ.200 తగ్గింపు, రూ.200ల సబ్సిడీ ఉండేదన్నారు. ఇప్పుడు నిన్నటి క్యాబినెట్ నిర్ణయంలో రూ.100 తగ్గింపు తర్వాత ఇప్పుడు ఉజ్వల లబ్ధిదారులకు ఎల్పీజీ సిలిండర్ ఒక్కొక్కటి రూ.500 రూపాయల చౌకగా మారిందన్నారు.

2014లో దాదాపు అదే ధరకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉండేవని 2023లో కూడా దాదాపు అదే ధరకు ఉజ్వల తల్లులు, అక్కాచెల్లెళ్లకు గ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు. దీంతో మోదీ ప్రభుత్వం పేదల ప్రయోజనాలు, ఆత్మగౌరవం, గౌరవాన్ని కాపాడుతుందన్నారు. తల్లులు-సోదరీమణులు-కూతుళ్లు, అణగారిన వర్గాల పట్ల మోదీ ప్రభుత్వం సున్నితత్వం, నిబద్ధతను చూపుతుందంటూ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ట్విట్టర్‌లో వెల్లడించారు.

గ్యాస్ ధరలను ఇటీవల కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఉజ్వల పథకం లబ్ధిదారులకు అదనంగా రూ.200లు తగ్గించింది. అంతేకాకుండా ఇప్పుడు లభించే సబ్సిడీ రూ.200 తాజాగా ప్రకటించిన సబ్సిడీ వందతో కలిపి రూ. 500ల మేరకు గ్యాస్ ధర తగ్గింది. ధర తగ్గింపు, సబ్సిడీ రెండూ కలిపి ఉజ్వల పథకం లబ్ధిదారులకు ఎల్పీజీ సిలిండర్ రూ.603కి లభించనుంది.

### 'మేలుకో తెలుగోడా'- నారా భువనేశ్వరి బస్సు యాత్ర

శ్రేణులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలుపుతున్నారు. అక్కడే ఉంటూ పార్టీ కేడర్‌కు మార్గనిర్దేశం చేస్తున్నట్లుగా సమాచారం. అయితే తాజాగా భువనేశ్వరి కూడా బస్సు యాత్ర ప్రారంభిస్తారనే చర్చ మొదలైంది. ఈ మేరకు పార్టీలో చర్చకు తగినట్లు రూట్ మ్యాప్ కూడా రెడీ అయినట్లుగా తెలుస్తోంది. కోర్టుల్లో వచ్చే నిర్ణయాలకు అనుగూనంగా భువనేశ్వరి బస్సు యాత్రపై ఫైనల్ నిర్ణయం ఉండే అవకాశం ఉందని భావిస్తున్నారు నేతలు.

ఇదిలావుంటే, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు బెయిల్, కస్టడీ పిటిషన్లపై ఏసీబీ కోర్టులో వాదనలు కొనసాగుతున్నాయి. చంద్రబాబు రిమాండ్‌ను మరో 15 రోజులు పొడిగించాలని సీఐడీ మెమో దాఖలు చేసింది. సీఐడీ తరపున వాదనలు వినిపించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఈ కేసులో కర్త, కర్మ, క్రియ చంద్రబాబేనని ఆరోపించారు. కేసులో మరింత లోతుగా విచారణ జరగాలంటే కస్టడీకి ఇవ్వాలని కోర్టును కోరారు. స్కిల్ స్కామ్ మొత్తం చంద్రబాబే నడిపించారని, అందువల్ల బెయిల్ ఇవ్వకుండా కస్టడీకిఇవ్వాలని కోర్టుకు విజ్ఞప్తి చేశారు.

## బిఎస్ఎన్ఎల్ విశాఖలో మరో మైలురాయి

స్వదేశీ 14 నెట్వర్క్‌ను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్) ఆదేశాన్ని ఇచ్చింది.

బి) బిఎస్ఎన్ఎల్. పాన్ ఇండియాలో M/s TCS & M/S ITI & ఒక లక్ష సైట్లకు కొనుగోలు ఆర్డర్ని ఇచ్చింది..

సి) ఈ నెలలో సరఫరాలు అందుతాయని మరియు ఒక సంవత్సరంలో ప్రాజెక్ట్ పూర్తి చేయాలని భావిస్తున్నారు.

బిఎస్ఎన్ఎల్‌లో ప్రధాన ప్రాజెక్టు

**ఎ) స్వదేశీ 4జి**

బీటా లాంచ్ జూలై 2023లో పంజాబ్లో పూర్తయింది. 4జి పరికరాలు 5జికి అడ్ చేయబడ్డాయి. బిఎస్ఎన్ఎల్ ఏపీ సర్కిల్, 4300 సైట్లలో 43 పరికరాలు ప్రారంభించబడతాయి. వీటిలో విశాఖపట్నం బిఎలో 1963 లో 40 పరికరాలు ప్రారంభించబడతాయి.

**బి)కవర్ చేయబడని గ్రామాల కోసం 4జి స్యాచురేషన్ ప్రాజెక్ట్**

ఎ) ప్రభుత్వ అంత్యోదయ విజన్ మారుమూల గ్రామాలకు డిజిటల్ ఇన్క్లూజివిటి & కనక్టివిటీని అందించే దిశగా ఆత్మనిర్భర్ భారత్ 4జి టెక్నాలజీ స్టాక్ కింద స్వదేశీ 4జిలో 4జి స్యాచురేషన్ ప్రాజెక్ట్. సి) కొనుగోలు ఆర్డర్ ఇప్పటికీ జారీ చేయబడింది మరియు డిసెంబర్ 2029 నాటికి ఐని పూర్తవుతుందని భావిస్తున్నారు.

4జి శాట్. ప్రాజెక్ట్ ఏపీ టెలికాం సర్కిల్

విఎస్‌పి బిఎ చాలా టవర్లు అటవీ ప్రాంతాల్లో ఉన్నాయి.

**సి) భారత్ నెట్ ఉద్యమి :-**

ఎ) జిపి లను కరెక్ట్ చేయడానికి భారత్ నెట్ కింద రూపొందించబడిన భారీ నెట్వర్క్. భారత్ వెల్ ఉద్యమి పథకాన్ని గ్రామీణ వినియోగదారులకు విస్తరించడానికి ఉపయోగించబడుతోంది. గ్రామాలు కవర్ చేయబడ్డాయి. 3800 2350 మారుమూల ప్రాంతాల్లో టవర్లు వస్తున్నాయి. 1536 700 తేజ తీశారు నార్తో భారత్ నెట్ తేజ కాల్చాడు. నార్తో ఇచ్చిన కనెక్షన్ల సంఖ్య సుమారు 3 3184 2163.

బి) డేటా వినియోగం నెలకు ఒక్కో కస్టమర్కు 17038 పెరిగింది. ఇది దాదాపు పట్టణ వినియోగంతో సమానంగా ఉంటుంది.

పాన్ ఇండియా ఏపీ సర్కిల్ విఎస్‌పి బిఎ.

**డి) సిఎఎన్ఐ ప్రాజెక్ట్ (చెన్నై ఎ&ఎన్ ఐలాండ్ సబ్మెరైన్).**

ఎ) మెయిన్ ల్యాండ్ (చెన్నై)ని, అండమాన్ మరియు నికోబార్ దీవులకు మరియు చెన్నై (2-112, ఐల్ మెరైన్ కేబుల్) కలిపి ప్రాజెక్ట్ ఆగస్టు 2020లో విజయవంతంగా ప్రారంభించ బడింది మరియు కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

**ఇ) కెఎల్ ప్రాజెక్ట్ - కొచ్చి లక్షద్వీప్ సబ్ మెరైన్ కేబుల్).**

ఎ) కొచ్చి లక్షద్వీప్ స్మన్ కేబుల్ ప్రధాన భూమి (కొచ్చి) నుండి లక్షద్వీప్ ద్వీపం వరకు (186 కిమీలు) క అవుతోంది.

బి) ఈ ఏడాది చివరి నాటికి పనులు పూర్తయ్యే అవకాశం ఉంది.

**ఎఫ్) బ్యాక్ ల్ నెట్వర్క్ అప్ గ్రేడేషన్ :-**

ఎ) ఇంటర్నెట్ డేటా వినియోగాలను పెంచడం కోసం బిఎన్‌జి యొక్క ఇంటర్నెట్ గేటులు మొదలైన వాటిని 'ఇన్స్టాల్ చేయడం ద్వారాం జి) ఇతర ప్రారంభ చర్యలు.

ఎ) ఇఆర్‌పి అప్ గ్రేడేషన్ మరియు పనితీరు.

బి) కస్టమర్ నిర్దిష్ట టారిఫ్ ప్లాన్, సి) ఐటి. పాధనాలను ఉపయోగించి ఐటిటిహెచ్ భాగస్వాములను నిర్వహించడం.

(డి) ఒటీటీ బిఎస్ఎన్ఎల్ ఏపీ సర్కల్ ఈ ఆర్థిక సంవత్సరంలో అవసరమైన వృద్ధిని తీసుకురావడానికి చాలా నమ్మకంగా ఉంది.

## శాస్త్రీయ ప్రగతి ప్రపంచ గతిని మార్చేస్తోంది

అడుగు పెట్టవలసిన అవసరం ఉందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. భవిష్యత్తులో స్పేస్ టూరిజంకు ప్రాధాన్యత పెరుగుతుందని ఆయన అన్నారు. నేటి యువతలో మార్పు రావాలని, స్టార్టప్‌లు ప్రారంభించే దిశగా అడుగులు వేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా అవసరమైన సంపూర్ణ సహకారం యువతకు అందిస్తామన్నారు. గతంలో విద్యార్థులు ఇంజనీరింగ్, మెడిసిన్‌పై ఆసక్తి చూపేవారని నేడు వైవిధ్యమైన ఉపాధి అవకాశాలను ఎంపిక చేసుకోవడం జరుగుతోందన్నారు. అదే సమయంలో యువతకు నూతన అవకాశ మార్గాలు ఏర్పడ్డాయన్నారు. మాతృభూమికి సేవ చేయాలనే తపన యువత కలిగి ఉండాలని సూచించారు. దేశాన్ని శక్తివంతంగా తీర్చిదిద్దే శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఉందన్నారు. అతరిక్ష రంగంలో భారత్ ప్రస్థానం ఎంతో ఉన్నతంగా జరుగుతోందన్నారు. రానున్న దశాబ్ధకాలంలో భారత దేశం స్పేస్ ఎకానమీ 10 శాతానికి చేరుకోవాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షవ్యక్తం చేశారు. విద్యార్థి మస్తిష్కంలో ఉద్భవించే ప్రతీ ప్రశ్న ఒక నూతన సమాధానాన్ని, ఆవిష్కరణకు నాందిగా నిలుస్తుందన్నారు. రఘు విద్యాసంస్థలు ఎంతో ఉన్నత ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఎస్‌డిఎస్‌సి-షార్, ఇస్రో డిప్యూటి డైరెక్టర్ జి.రమేష్ బాబు మాట్లాడుతూ దేశ భవిష్యత్తు అంతరిక్ష పరిశోధనలపై ఆధారపడి ఉంటుందనే వాస్తవాన్ని అందరూ తెలుసుకోవాలని సూచించారు. స్టూడెంట్ కనెక్ట్ ప్రోగ్రాం షార్-శాస్త్రవేత్తలు ప్రత్యక్షంగా పాల్గొంటారన్నారు. అంతరిక్ష పరిశోధన ఉపయోగాలు తెలిపే విధంగా ఈ కార్యక్రమం నిర్వహణ జరుగుతుందన్నారు. చంద్రయాన్ విజయం భారత్‌కి ఎంతో ప్రత్యేకమన్నారు. చంద్రుని సౌత్ పోల్‌పై అడుగిడిన తొలి దేశంలో భారత్ చరిత్ర సృష్టించిందన్నారు. భారత్ మరింత శక్తివంతం కావాలంటే అంతరిక్ష రంగంలో మరింత ప్రగతిని చూపాల్సిన అవసరం ఉందన్నారు. స్పేస్ టెక్నాలజీ రంగంలో స్టార్టప్స్‌ని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఐటి రంగంలో సమానంగా అంతరిక్ష రంగంలో భారత్ ప్రతిభ చూపాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా దేశం ఆర్థికంగా బలోపేతం కావడం సాధ్యపడుతుందన్నారు. యువత చిప్ మానుఫాక్చరింగ్‌పై దృష్టిపెట్టాలని సూచించారు. చంద్రయాన్ విజయం యువతలో శాస్త్రీయ దృక్పధాన్ని గణనీయంగా పెంపొందించిందన్నారు.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 06-10-2023

## 'బయో-క్లాక్ అంటే'

మనం ఉదయం ఎక్కడికన్నా ప్రయాణం చేయ్యాల్సి వస్తే తెల్లవారు జామున 4.00 గం?లకు అలారం సెట్ చేసి 3.00 గం నుండి అలారం మోత కోసం వేచి చూడడటమే బయో-క్లాక్ చాలామంది 80-90 సంవత్సరాల వయస్సులో చనిపోతారని నమ్మి 50-60 సంవత్సరాల వయస్సులో అన్ని రోగాలు వస్తాయని మనసులో గాఢంగా నమ్మబల్కోని చాలామంది తమ సొంత బయోక్లాక్ ను ఏర్పాటు చేసుకున్నారు.

దీంతో 50-60 వద్ద ప్రజలు అనారోగ్యం పాలవుతారు. మనం మనకు తెలియకుండానే బయోక్లాక్ ను మానసికంగా తప్పుగా సెటప్ చేసుకొంటున్నాం.

చైనాలో ప్రజలు 120 సంవత్సరాల వరకు ఆరోగ్యంగా జీవిస్తారని నమ్మి అలా మానసికంగా సంసిద్ధులై వారి బయోక్లాక్ ను అలా ఏర్పాటు చేసుకున్నారు.

1. మనము మన బయో-గడియారాన్ని మానసికంగా పాజిటివ్ ఆలోచనలతో సర్దుబాటు చేసి, రోజు క్రమం తప్పకుండా లివ్యాయామంలి చేస్తే తద్వారా మనం కనీసం120 సంవత్సరాల వరకు ఆరోగ్యంగా జీవించవచ్చు.

2. 40 నుండి 90 సంవత్సరాల వయస్సులో ఎటువంటి వ్యాధి వచ్చే అవకాశం లేదని మనం నమ్మాలి. వృద్దాప్యం అనేది 120 సంవత్సరాలకు మొదలు అవుతుందని బలంగా నమ్మాలి.

3. వెంట్రుకులకు సహజ సిద్ధమైన రంగు ( తెల్లజుట్టు ఉంటే) వెయ్యండి, యవ్వనంగా కనిపించే ప్రయత్నం చేయండి. లిముఖ్యంగా డ్రెస్ విషయంలో కూడ యువతి, యువకుల మాదిరి డ్రెస్ వేసుకునే ప్రయత్నం సాధ్యమైనంత వరకు చేయండి. తద్వారా మనలో కాన్ఫిడెన్స్ లెవెల్స్ పెరుగుతాయి. వృద్ధాప్యంగా కనిపించడానికి మన మనసుని అనుమతించవద్దు.

4. మనం తీసుకునే భోజనం కల్తీ అనీ, కలుషితం, అనుకుంటూ నెగటివ్ థాట్స్ తో తీసుకోవద్దు. ధ్యాన శక్తి వల్ల నేను తీసుకునే ఆహారం పరమ పవిత్రమైనది గా మారింది, ఇది నాకు నిత్య యవ్వనాన్ని, సంపూర్ణ ఆరోగ్యాన్ని నిండు 120 ఏళ్ల జీవితాన్ని ఇస్తుంది అని పరిపూర్ణంగా నమ్మండి.

లేదంటే నెగట్యూ ఆలోచనల వల్ల మన శరీరంలో నెగటివ్ ఎంజైములు విడుదలై మన జీర్ణ వ్యవస్థను, మన శరీర నిర్మాణాన్ని పూర్తిగా దెబ్బతీస్తుంది.

5. వయసు పెరిగే కొద్దీ ఆరోగ్యం పెరుగుతుందని నమ్మండి. (ఇది నిజం కూడ).

6.ఆనందానికి, వ్యాధికి పడదు. ఒకటి ఉన్నచోట ఇంకొకటి ఉండదు.కనుక ఆనందంగా ఉండండి తద్వారా ఆరోగ్యంగా ఉండండి. లి(ప్రతిరోజు హాస్య భరిత సినిమాలు చూడండి మనసులో కాకుండా పైకి నవ్వండిలి).

7. ప్రతి సమస్యకు కారణం మన మనస్సు. మన ఆలోచనా విధానం. ముఖ్యంగా మన మాట, సరదాకు కూడ నాకు old age వస్తుంది అనే మాటను అనకండి. ధర్మరాజుకు యువరాజుగా పట్టాభిషేకం జరిగింది కూడా 105 వత్సరాల వయసులోనే అని గ్రహించండి.

## బయ్యవరం గ్రామంలో "బాబుతో నేను"

**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నియోజవర్గం ఇంచార్జ్ శ్రీ ప్రగడ నాగేశ్వరరావు పిలుపుతో గురువారం సాయంత్రం యలమంచిలి మండలం బయ్యావరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు(శేషు) ఆధ్వర్యంలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అక్రమంగా రాజకీయ కక్షతో ప్రతిపక్ష నాయకుడిని అడ్డు తొలగించుకోవాలని అరెస్టు చేశారని ప్రతి ఇంటికి వెళ్లి బాబుతో నేను అనే కరపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బయ్యావరం మాజీ సర్పంచ్ గంజి శ్రీను, గంజి రాము, గంజి రమణ, జోగి పులి, సూరిబాబు, గంజి శంకర్, అడపా అప్పల శ్రీను, గంజి శివ, నక్కన నూకేష్,పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు, రోడ్లే కాదు

### ప్రజలకు ఉపయోగపడే ప్రతిదీ అభివృద్ధే

### గుడివాడ గ్రామ సచివాలయం ప్రారంభోత్సవంలో పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** నీళ్లు, రోడ్లు మాత్రమే అభివృద్ధి కాదని ప్రజలకు ఉపయోగపడే ప్రతిదీ అభివృద్ధేనని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. సంక్షేమం తప్ప అభివృద్ధి ఎక్కడుందని ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలకు ఆమె గట్టిగా బదులిచ్చారు. గ్రామ సచివాలయాలు, ఆర్ బి కే లు, వెల్ నెస్ సెంటర్లు ప్రజల ఉమ్మడి ఆస్తి అని దీన్ని అభివృద్ధి కాకుంటే మరేమంటారో ప్రతిపక్షాల సమాధానం చెప్పాలన్నారు.

పాడేరు మండలం గుడివాడ గ్రామ సచివాలయం-1 పరిధిలోని గ్రామ సచివాలయం, ఆర్బికే కేంద్రం, లగిసిపల్లి వెల్ నెస్ సెంటర్‌ను గురువారం ప్రారంభించారు. ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లాలనే ఉద్దేశంతో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామ స్వరాజ్యం దిశగా సాగిస్తుందన్నారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యమని వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడు రకాల వ్యాధులకు వైద్య శిబిరంలోని ప్రభుత్వం ఉచితంగా వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు. మెరుగైన చికిత్సలు అవసరమైన వారికి ఆరోగ్యశ్రీలో ఉచితంగా సేవలందించే విధంగా వివిధ హాస్పిటల్‌కు సిఫార్సు చేయడం జరుగుతుందన్నారు. పిహెచ్ సీలోనూ, జిల్లా హాస్పిటల్ లో పనిచేసే వైద్యులకు క్వార్టర్స్ లేక ఇబ్బందులు పడుతున్నారని ఆ సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈరోజు వెల్నెస్ సెంటర్లలో పనిచేసే వైద్యుల కోసం ప్రత్యేకంగా అదే వెల్నెస్ సెంటర్ లో క్వార్టర్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజల అనారోగ్యానికి గురవకముందే వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిపై ఉందన్నారు. వెల్నెస్ సెంటర్, సచివాలయం పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఉచితంగా అన్ని రకాల సేవలను పొందే అవకాశం ఉందన్నారు. ఎంత మంచి పని చేస్తున్నా ప్రతిపక్షాలు కావాలనే ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా అప్పటికప్పుడే సర్టిఫికెట్ ఇచ్చినటువంటి అద్భుతమైన కార్యక్రమాన్ని ఆరోజు జగన్మోహన్ రెడ్డి తీసుకొస్తే ఈరోజు ఆరోగ్య ఆంధ్ర రూపొందించాలన్న లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. ప్రత్యేక వైద్య నిపుణులను తీసుకొచ్చి ఆ సచివాలయం పరిధిలో ప్రజలకు వైద్య సేవలు అందించడం అనేది చరిత్రలో ఇదే తొలిసారి అన్నారు. ఇది చేస్తూనే మరో పక్క అభివృద్ధిని అదే స్థాయిలో చేస్తూ ఉండడం ప్రజలంతా పరిశీలిస్తున్నారన్నారు. ప్రభుత్వం ఎంత చేస్తున్నా ప్రతిపక్షాలు జగన్మోహన్ రెడ్డి చేస్తున్న ఆరోపణలను తాము ఖండిస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాలు, ఆర్.బి.కేలు, వెల్నెస్ సెంటర్లు ఏర్పాటు చేసి అక్కడ ప్రభుత్వం సిబ్బందిని ప్రజలకు సేవలు అందించే విధంగా నియమించడం అనేది అభివృద్ధి కాదా అని ఆమె ప్రశ్నించారు.

**బర్త్ వెయిటింగ్ హాల్స్‌ని వినియోగించుకోండి**

ప్రభుత్వం ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తుందని అయితే అన్ని గ్రామాలకు ఒకేసారి రహదారులు నిర్మించడం అనేది సాధ్యం కాని పని అని అది క్రమేనా దశలవారీగా జరుగుతూ ఉంటుందని తెలిపారు. ప్రస్తుతానికి రహదారి సౌకర్యం లేని గ్రామస్తులు గర్భిణులు



ఎనిమిదో నెల వచ్చేసరికి బర్త్ వెయిటింగ్ హాల్స్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ దగ్గరికి వచ్చి అక్కడే ప్రభుత్వం అందించే పౌష్టికాహారం తీసుకోవాలని డెలివరీ అనంతరమే గ్రామాలకు వెళ్లాలని ఆమె సూచించారు. రహదారులు లేని గ్రామస్తులకు బర్త్ వెయిటింగ్ హాల్స్ పై అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బంది, వాలంటీర్లపై ఉందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం స్థానిక సర్పంచ్ కొట్టగుల్లి ఉషారాణి , ఎంపీటీసీ చల్లా చిట్టెమ్మ, మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు, పి ఎ సి ఎస్ చైర్మన్ తమర్భ వెంకటేశ్వర్లు, డి ఏ ఏ సి చైర్మన్ మినుముల సరస్వతి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ, గబ్బాడ రాజారావు, జిల్లా కార్యదర్శి శిరగం దశమూర్తి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, ఎంపీటీసీలు రామకృష్ణ పాత్రుడు, గిడ్డి విజయలక్ష్మి, ముదిలి సత్యనారాయణ, సర్పంచులు సోమలి లక్ష్మణరావు, వంతల రాంబాబు, మువ్వల మీనా, లకే పార్వతమ్మ ,కుర్ర బోయిన సన్నిబాబు, కల్లు కృష్ణ,వంతల సీతమ్మ, గల్లేలి లింగమూర్తి సచివాలయ కన్వీనర్లు వేముల గోపి, లకే సత్యవతి, బడ్నాయిని రాజారావు, పలాసి రామారావు వంతల నరేష్ ,తమర్బ బాబుల్ నాయుడు, సీనియర్ నాయకులు ఆనంద్, స్వామి సోమెలి, సోమలి బోడరాజు, కొత్తూరు బొంజుబాబు, కొటారి ఈశ్వరరావు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో గడపగడపకు ప్రభుత్వం- ఎమ్మెల్యే బాబురావు

**నక్కపల్లి, (విశాఖ సమాచారమ్):** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి గ్రామంలో వైయస్సార్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబురావు నక్కపల్లి గ్రామంలోని ఎన్టీఆర్ కాలనీ టీచర్స్ కాలనీ కొత్తపేట తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు ఇంటింటికి తిరుగుతూ ఆయన చిరునవ్వుతో అందర్నీ ఆప్యాయతగా పలకరించారు ప్రభుత్వ నుంచి వచ్చే ఎటువంటి పథకాలకు అర్హులై ఉండి అటువంటి వారికి రానిచో మమ్మల్ని అడగాలని సూచించారు. జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందుతున్నాయా అమ్మా చెల్లి అక్క అని అడిగి వారి బాధలను తెలుసుకున్నారు పిల్లలను ఆప్యాయతగా పలకరిస్తూ జగనన్న బడి ఏ విధంగా ఉన్నది పాఠాలు బాగా చెబుతున్నారా మధ్యాహ్నం భోజనం పథకం గురించి అడిగారు అలానే జగనన్న ఇల్లు సురక్ష పథకం అన్నారు జగనన్న సురక్ష పథకం మొదలైన వాటి గురించి వివరించి వాటిని సద్వినియోగించుకోవాలని అన్నారు. ప్రవేశ పెట్టలేని పథకాలను ప్రవేశపెట్టి జగన్ పేదల పక్షపాతి అయ్యారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ వై రత్నం వైస్ ఎంపీపీ నానాజీ సర్పంచ్ జయరత్నకుమారి పార్టీ ప్రెసిడెంట్ శీరం నర్సింహ మూర్తి గొర్ల బాబురావు లోడగల చంద్రరావు శేషారత్నం సూరకాసుల



గోవింద కొండబాబు బంగారాజు రమణ బాబ్జి తదితరులు మండలం అధికారులు ఎమ్ ఆర్ వో అంబేద్కర్ సీతరామరాజు సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

# వైసీపీ తీర్థం పుచ్చుకున్న పలువురు తెలుగు తమ్ముళ్ళు



**యలమంచిలి, (విశాఖ సమాచారమ్):** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇతర పార్టీల నాయకులను ప్రభావితం చేస్తుందని యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు అన్నారు. గురువారం కృష్ణాపురం గ్రామంలో రుక్మిణీపురం తెలుగుదేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థి లాభం లోవరాజుతో పాటు పలువురు ఆయన సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు మేలు జరిగిందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోని 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి కావడంతో ఇతర పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు మక్కువ కనబరుస్తున్నారన్నారు.ఈ సందర్భంగా లాలం లోవరాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో తాను తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేశానని కానీ వైయస్సార్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరగడంతో పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు దొడ్డి సన్యాసిరావు, గుదే రాజారావు, కోడిబోయిన సంజీవి, లాలం కోటేశ్వరరావు, అల్లాడి అప్పారావు, కరణం నాయుడు బాబుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ యు వి సుకుమార్ వర్మ, ఎంపీపీ బోదెపు గోవింద్, మాజీ ఎంపీపీ ఎర్రయ్య దొర, మండల పార్టీ అధ్యక్షులు కె.త్రినాథ్, సర్పంచులు వర్రే నూకినాయుడు, కరణం సత్తిబాబు,వైసీపీ నాయకులు మర్రి రాజబాబు, రఘు, జంపాన అచ్యుత రామ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో గురువారం జిల్లా విజిలెన్స్ అండ్ మోనటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. చింతపల్లి, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో సమీక్షించారు. ఈ సందర్భంగా అట్రాసిటీ బాధితులకు పరిహారం చెల్లించారా లేదా పరిశీలించి చెల్లించకపోతే చెల్లించడానికి అవసరమైన ప్రతిపాదనలు పంపించాలని అన్నారు. జిల్లాలో 134 కేసులు ఉన్నాయని పూర్తి స్థాయిలో విచారణ జరిపి చార్జిషీట్ వేయాలన్నారు.పాఠశాలలు, గ్రామ పంచాయతీలలో సివిల్స్ డే కార్యక్రమాలను నిర్వహించాల న్నారు. సివిల్స్‌డేపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. కేసుల పరిష్కారానికి కులదృవీకరణ పత్రాలు లేక పోవడం వలన ఇబ్బందులున్నాయని పోలీస్ అధికారులు కలెక్టర్ దృష్టిక తీసుకుని రావడంతో సానుకూలంగా స్పందించారు. ఐటిడి ఏ పిఓ లకు రాసి కుల ధృవీకరణ పత్రాలు పొందాలని సూచించారు. భూ సమస్యలు, వివాహ సమస్లుంటే కమిటీ దృష్టికి తీసుకుని రావాలని కమిటీ సభ్యులకు సూచించారు. బాధితులకు పింఛన్లు మంజూరు చేయవలసి ఉంటే మండల కమిటీలు ప్రతిపాదనలు పంపిస్తే ప్రభుత్వానికి పంపించి మంజూరు చేయిస్తామన్నారు.

ఈ సమావేశంలో పాడేరు ఎ ఎస్ పి కె. ధీరజ్, సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకులు జి. జనార్ధన రావు, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఐ. కొండల రావు, కార్మిక శాఖ సహాయ కమీషనర్ టి. సుజాత, రంపచోడవం ఎటిడబ్ల్యూఓ రామ తులసి, ఎస్ డబ్ల్యూ ఓ డి. ఎల్. ఆనందరావు, కమిటీ సభ్యులు చెండా లోహితాస్, పలాసి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యానికి పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం






**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ అనకాపల్లి జోన్ పరిధిలోని 82,83 వార్డులలో జగనన్న సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ముందుగా వైద్య శిబిరంలో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలను పర్యవేక్షించి, శిబిరంలో ఎంతమంది ప్రజలు పేరు నమోదు చేసుకున్నారో వివరాలు అడిగి తెలుసుకుని వారికి అందుతున్న సదుపాయాలను అడిగా తెలుసుకున్నారు. స్వతహాగా డాక్టర్ అయిన ఎంపీ సత్యవతి పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అందర్నీ ఆకర్షించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించేందుకు 108 వాహనాన్ని ప్రవేశపెట్టగా, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ ప్రజల వద్దకే వైద్యం అందించే ఉద్దేశంతో ఈ శిబిరాలను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు, ఈ శిబిరంలో ఇద్దరు స్పెషలిస్ట్ వైద్య నిపుణులు మంచి ఆరోగ్యం కొరకు తీసుకోవలిసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించడం జరుగుతుందని కావున ప్రజలందరూ ఈ శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వైకాపా అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, అనకాపల్లి పట్టణ వైస్సార్సీపీ యువజన అధ్యక్షులు జాజుల రమేష్, అనకాపల్లి జిల్లా వైస్సార్సీపీ పార్టీ గ్రీవెన్స్ అధ్యక్షులు డాక్టర్ కే విష్ణుమూర్తి, అనకాపల్లి నూకాంబిక దేవస్థానం ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, జీవీఎంసీ జోనల్ కమిషనర్ వెంకటరమణ అనకాపల్లి జిల్లా ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ రామ్మూర్తి, ఉగ్గిన అప్పారావు, వైద్యులు, ఏఎన్ఎంలు, వైస్సార్సీపీ పార్టీ ముఖ్య నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# ఈ స్క్రబ్‌తో బ్యూటీ పార్లర్ అవసరం లేకుండానే తెల్లగా మిలమిల మెరిసిపోతారు



చాలా మంది తమ ముఖాన్ని కాంతివంతంగా, మెరిసేలా చేసేందుకు షాపుల్లో విక్రయించే ఖరీదైన కెమికల్ ఆధారిత బ్యూటీ ప్రొడక్ట్స్‌ను కొనుగోలు చేసి వాడుతుంటారు. కానీ ప్రతి ఒక్కరూ అలాంటి ఖరీదైన బ్యూటీ ప్రొడక్ట్ కొనుగోలు చేసి ఉపయోగించలేరు.

ఇప్పుడు చాలా మంది సహజ మార్గాల వైపు మొగ్గు చూపుతున్నారు. మన ఇంటి వంటగదిలో లభించే ఉత్పత్తులతో తమ చర్మ సౌందర్యాన్ని కూడా మెరుగుపరుచుకోవాలనుకుంటున్నారు.

మీరు మీ చర్మాన్ని రసాయన రహిత ఉత్పత్తులతో చికిత్స చేసినప్పుడు, మీ చర్మం ఎక్కువ కాలం యవ్వనంగా మరియు ఆరోగ్యంగా కనిపిస్తుంది. ఒకరి ముఖం డల్ గా కనిపించేలా చేసేది డెడ్ స్కిన్ సెల్స్.

ఈ మృతకణాలను తొలగించడానికి స్క్రబ్బింగ్ అవసరం. కిచెన్‌లో డెడ్ స్కిన్ సెల్స్‌ను తొలగించడంలో సహాయపడే అనేక పదార్థాలు ఉన్నాయి. ఆ ఉత్పత్తులతో రెగ్యులర్ మెయింటెనెన్స్ ఇస్తే పార్లర్ కు వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఇప్పుడు చర్మ కాంతిని పెంచే మరియు చర్మాన్ని అందంగా కనిపించేలా చేసే కొన్ని సహజమైన ఫేస్ స్క్రబ్‌లను చూద్దాం.

5 బెస్ట్ హోంమేడ్ ఫేస్ స్క్రబ్స్:

1. ఓట్ మీల్ మరియు తేనె స్క్రబ్

**అవసరమైనవి:** ఓట్ మీల్ పొడి - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్, పెరుగు - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా ఓట్ పౌడర్, తేనె, పెరుగును ఒక గిన్నెలోకి తీసుకుని చిక్కటి పేస్ట్‌లా కలపాలి. ముఖం తేమగా మారిన తర్వాత తయారుచేసుకున్న పేస్ట్ ను ముఖానికి పట్టించి, కాసేపు మృదువుగా మసాజ్ చేసి 10 నిమిషాల పాటు నాననివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి.

2. బొప్పాయి మరియు తేనె స్క్రబ్:

**అవసరమైనవి:**

పండిన బొప్పాయి - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

పండిన బొప్పాయిని ఒక గిన్నెలో మెత్తగా చేసి అందులో తేనె కలపాలి.

తర్వాత నీళ్లతో ముఖం కడుక్కుని తుడవాలి.

ఆ తర్వాత సిద్ధం చేసుకున్న బొప్పాయి గుజ్జును ముఖానికి పట్టించి కాసేపు మృదువుగా మసాజ్ చేసి 10-15 నిమిషాల పాటు అలాగే ఉంచాలి.

తర్వాత చల్లటి నీటితో ముఖం కడుక్కోవాలి.

3. అరటి మరియు చక్కెర స్క్రబ్ :

**అవసరమైనవి:**

పండిన అరటిపండు - 1, చక్కెర - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా బాగా పండిన అరటిపండును గుజ్జు చేయాలి. తర్వాత పంచదార కలపాలి. ఆ తర్వాత మీ ముఖం కడుక్కోండి, అరటిపండును తడిగా ఉన్న ముఖంపై అప్లై చేసి, కొద్దిసేపు మృదువుగా మసాజ్ చేసి కొన్ని నిమిషాల పాటు నాననివ్వాలి. తర్వాత గోరువెచ్చని నీళ్లతో ముఖాన్ని కడుక్కోవాలి.

4. కంట్రీ షుగర్ మరియు హనీ స్క్రబ్

**అవసరమైనవి:** దేశీ చక్కెర - 2 టేబుల్ స్పూన్లు, తేనె - 1 టేబుల్ స్పూన్.

**ఉపయోగించే విధానం:**

ముందుగా ఒక గిన్నెలో పంచదార, తేనె వేసి కలపాలి. ముఖం కడిగిన తర్వాత, తడిగా ఉన్న ముఖంపై దీన్ని అప్లై చేసి, కాసేపు మృదువుగా మసాజ్ చేయాలి. 3 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కోవాలి.

5. కాఫీ స్క్రబ్

**అవసరమైనవి:**

కాఫీ పొడి - 2 టేబుల్ స్పూన్లు, ఆలివ్ నూనె లేదా కొబ్బరి నూనె - 2 టేబుల్ స్పూన్లు.


**ఉపయోగించే విధానం:**

ముందుగా ఒక గిన్నెలో కాఫీ పౌడర్ తీసుకుని అందులో ఆలివ్ ఆయిల్ లేదా కొబ్బరి నూనె కలిపి పేస్ట్ లా చేసుకోవాలి.

తర్వాత ఆ పేస్ట్‌ను ముఖానికి పట్టించి కొన్ని నిమిషాల పాటు మృదువుగా మసాజ్ చేయాలి.

తర్వాత కాసేపు నానబెట్టి గోరువెచ్చని నీటితో కడిగేయాలి.

# మానసిక ఆరోగ్యాన్ని పణంగా పెట్టే ఆహారాలు



అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు చాలా మంది వ్యక్తుల ఆహారంలో ఒక భాగం అయింది. ప్రస్తుతం మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాన్నే తీసుకుంటున్నారు. అయితే ప్రాసెస్డ్ చేయబడిన ఫుడ్ తినడం వల్ల వచ్చే సమస్యల గురించి ఇప్పటికే చాలా విషయాలు తెలుసుకున్నాం. అల్ట్రా ప్రాసెస్ చేయబడిన ఆహారాలు తినడం వల్ల చాలా మంది మానసిక ఒత్తిడి, ఆందోళన, డిప్రెషన్ వంటి వాటికి గురవుతున్నారని ఇటీవల పలు పరిశోధనల్లో తేలింది. ముఖ్యంగా భారత దేశంలో ఈ సమస్య బాగా పెరిగింది.

**ఇండియాలో విపరీతంగా పెరిగిపోయిన ప్రాసెస్డ్ ఫుడ్:** రోజు రోజుకూ ఇండియాలో అల్ట్రా ప్రాసెస్డ్ చేయబడిన ఆహారం తినే వారు ఎక్కువ అవుతూనే ఉన్నారు. ఈ అలవాటు విపరీతంగా పెరిగి పోయింది. ముఖ్యంగా సిటీలు, నగరాల్లో ఈ సమస్య అధికంగా ఉంది. సరైన సమయం లేని కారణంగా చాలా మంది ఈ ప్రాసెస్ చేయబడిన ఆహారాన్నే తీసుకుంటున్నారు. దీంతో లేని పోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ఈ ప్రాసెస్డ్ ఫుడ్ కారణంగా భారత దేశంలో చాలా మంది ఒత్తిడికి గురవుతున్నారని ఇటీవల చేసిన అధ్యయనాల్లో వెల్లడైంది.

**ఒత్తిడి, ఆందోళనకు గురి చేస్తుంది:** బేవరేజ్స్, చిప్స్, ఇతర రకాల స్నాక్స్, రెడీ టూ మీల్స్, షుగర్ ఉన్న ఆహార పదార్థాలు, చాక్లెట్స్ వంటి రక రకాల ప్రాసెస్డ్ ఫుడ్ తిని లేని పోని అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్ లో ఉపయోగించిన కొన్ని రసాయనాలు ఒత్తిడి, ఆందోళన కలిగిస్తున్నాయని వెల్లడైంది. వీటి ప్రభావం ఎమోషన్స్ పై కూడా పడుతుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువత ఈ ఆహారాలను ఎక్కువగా తీసుకుంటున్నారు.

**అనేక అనారోగ్య సమస్యలు:** ఇలాంటి ఆహారాలు తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయి. ఎందుకుంటే ఇవి తొందరగా అరగవు. అలాగే రక్త పోటు, డయాబెటీస్, క్యాన్సర్లు, థైరాయిడ్, చర్మ సమస్యలు, ఊబకాయం, రక్త హీనత, రోగ నిరోధక శక్తిని నశింప జేయడం వంటి వాటిని ఎదుర్కోవాల్సి ఉంటుంది. వీటి ప్రభావం కాస్త మానసిక స్థితిపై చూపిస్తుంది. ఇలా అనేక కారణాల వల్ల ఒత్తిడి, ఆందోళనకు గురవుతున్నారు. ఇవి కాస్తా డిప్రెషన్ కు గురి చేసి ప్రాణాలు తీసుకునేంత వరకూ వెళ్తుంది.

**మెదడుపై తీవ్ర ప్రభావం:** ఇండియాలో విపరీతంగా ప్రాసెస్డ్ చేసిన ఆహారాన్ని తీసుకుంటున్నట్టు పలు అధ్యయనాల్లో తేలింది. ఈ ప్రాసెస్ చేసిన ఆహారం కారణంగా మనకు తెలియకుండా వివిధ అనారోగ్య సమస్యల బారిన పడతాం. ఈ ఫుడ్ నిల్వ ఉండటానికి ఇందులో రకరకాల కెమికల్స్ ను ఉపయోగిస్తూంటారు. వీటి వల్ల ఈ ఆహారాన్నే తీసుకోవాలి అనిపిస్తుంది. ఇవి మెదడుపై ప్రభావం చూపిస్తుంది. దీంతో మూడ్ స్వింగ్స్ మారుతూ ఉంటాయి. ఈ కారణంగా కూడా మానసిక ఒత్తిడి పెరుగుతుంది.

# మల్టీగ్రెయిన్ పిండితో చేసిన రోటీని తింటున్నారా?

రోటీ మన ఆహారంలో ముఖ్యమైన భాగం, మనం రోజుకు మూడు సార్లు తినడానికి ఇష్టపడతాము. చాలా మంది రోటీ చేయడానికి గోధుమ పిండిని ఉపయోగించటానికి ఇష్టపడతారు, అయితే కొంతమంది గోధుమ పిండికి బదులుగా మల్టీగ్రెయిన్ పిండిని ఉపయోగించడం ప్రారంభించారు. మల్టిగ్రెయిన్ ఫ్లోర్ అంటే అనేక పిండిని కలిపి తయారు చేసిన రోటీ అని అర్థం. డైటీషియన్ లవ్లీన్ కౌర్ ప్రకారం, జీర్ణక్రియను ఆరోగ్యంగా ఉంచడానికి మల్టీగ్రెయిన్ ఫ్లోర్ రోటీలను తీసుకోవడం మానేయడం ఉత్తమం.

మీరు గోధుమ లేదా మిల్లెట్‌తో రోటీని తయారు చేసినా, బహుళ ధాన్యపు పిండితో రోటీని తయారు చేయవద్దు. ఎందుకంటే ప్రకృతి మనకు ఒక్కొక్కటి ఇచ్చింది. ఒక్కో పిండిని ఒక్కోసారి తీసుకోవడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, జొన్నలు, రాగి లేదా గోధుమ పిండితో చేసిన రోటీలను మాత్రమే తినండి. మల్టీగ్రెయిన్ రోటీని తీసుకోవడం ఆరోగ్యానికి ఎలా హానికరమో వివిధ నిపుణుల నుండి తెలుసుకుందాం.

**ఆరోగ్యంపై మల్టీగ్రెయిన్ పిండి ప్రభావం**

మల్టీగ్రెయిన్ పిండిని ఎక్కువగా తీసుకోవడం వల్ల శరీరం ఫైబర్, ఐరన్ ఇతర ముఖ్యమైన పోషకాలను గ్రహించడంలో ఆటంకం కలిగిస్తుంది. ప్రతి రకమైన ధాన్యంలో ప్రత్యేకమైన ఎంజైమ్‌లు ఉంటాయి, వాటిని విడిగా తినడం జీర్ణ సమస్యలను పరిష్కరించడంలో సహాయ పడుతుంది. మీకు దీర్ఘకాలిక ప్రేగు సమస్యలు ఉంటే, బహుళ ధాన్యాల రొట్టెలను తినవద్దు.

ప్రకృతి వ్యక్తిగత ధాన్యాలను సృష్టించింది, ప్రాసెస్ చేసిన ఆహారాన్ని వేరుగా ఉంచడం మంచిది. రాగులు కాల్షియం, మిల్లెట్ ఐరన్, జొన్నలు భాస్వరం అందిస్తుంది. ఈ ధాన్యాలన్నింటినీ విడిగా తినండి. అవి బాగా శోషించబడతాయి. ఎక్కువ ధాన్యాలు కలపడం వల్ల మీ జీర్ణక్రియ దెబ్బతింటుంది.

**మీరు మల్టీగ్రెయిన్ పిండిని తినాలా?**



మల్టీగ్రెయిన్ రోటీని డైట్‌లో చేర్చుకోవడం వల్ల ఎలాంటి హాని ఉండదని నిపుణులు తెలిపారు. దక్షిణాసియా ఆహారంలో ఇది ప్రధాన ధాన్యం. ఈ ధాన్యాన్ని తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి, ఇది సాంప్రదాయ గోధుమల కంటే ప్రాధాన్యతనిస్తుంది.

మల్టీగ్రెయిన్ పిండితో తయారుచేసిన రోటీస్‌లో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆకలిని తీర్చుతుంది. ఈ పిండితో చేసిన బ్రెడ్‌ని తీసుకోవడం వల్ల బరువు కూడా అదుపులో ఉంటుంది. వివిధ ధాన్యాల కలయిక విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లతో సహా అవసరమైన పోషకాలను అందిస్తుంది.

# మీరు ఏది తిన్నా అది చాలా ఉప్పగా ఉందా?



కొందరికి నోట్లో చాలా ఉప్పగా ఉంటుంది. ఏది తిన్నా ఉప్పగా ఉంటుంది. ఇలా ఎవరికైనా నోరు ఉప్పగా ఉండడానికి చాలా కారణాలు ఉండవచ్చు. వాటిలో ఉప్పు ఎక్కువగా తీసుకోవడం, డీహైడ్రేషన్, లాలాజల గ్రంథి ఇన్ఫెక్షన్, జలుబు లేదా ఫ్లూ, సైనస్ సమస్యలు, ఆల్కహాల్ లేదా కెఫిన్ అధికంగా తీసుకోవడం, యాంటీ థైరాయిడ్ మందులు, హీమోథెరపీ మరియు అలర్జీలు ఇలాంటి అనేక సమస్యలకు దారితీస్తాయి.

అదనంగా, విటమిన్ బి12 మరియు జింక్ వంటి పోషకాల లోపం వంటి ఇతర కారణాల వల్ల ఒక వ్యక్తి యొక్క నోరు చాలా ఉప్పగా ఉంటుంది. కొన్ని సహజమైన మరియు ఆయుర్వేద నివారణలతో నోరు ఉప్పగా ఉండేటటువంటి సమస్యను నయం చేయవచ్చు. ఇప్పుడు వాటిని వివరంగా చూద్దాం.

మీరు ఏ సమస్య ఎదుర్కొన్నా, మీరు మొదట మూలకారణాన్ని తెలుసుకోవాలి మరియు దానిని సరిదిద్దడానికి ప్రయత్నించాలి. మరియు సమస్యకు నివారణ దాని మూల కారణాన్ని పరిష్కరించడం. వివిధ రకాల వ్యాధులు నోటిలో ఉప్పు రుచిని ప్రేరేపిస్తాయి. కాబట్టి కారణాన్ని కనుగొనడం చికిత్సకు మొదటి దశ.

**పొటాషియం పుష్కలంగా ఉండే ఆహారాలు మంచివి**

అతి సాధారణ కారణం ఎక్కువగా ఉప్పు తీసుకోవడం. కాబట్టి, ఆహారంలో ఉప్పు పరిమాణాన్ని తగ్గించాలి మరియు పొటాషియం అధికంగా ఉండే ఆహారాన్ని ఆహారంలో చేర్చాలి. ఎండిన ఆప్రికాట్లు, జీడిపప్పు, ఎండుద్రాక్ష, అత్తి పండ్లను, అవకాడో, ఎండుద్రాక్ష, కివి, పీచెస్, బచ్చలికూర, దుంపలు, కాలే, బ్రస్సెల్స్ మొలకలు, గుమ్మడికాయ, గ్రీన్ బీన్స్, పెరుగు, బ్రోకలీ, స్క్వాష్, వైట్ బీన్స్, కాంటాలౌప్, లెగ్యూమ్‌లు పుష్కలంగా ఉన్నాయి. ఇలాంటి ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం మంచిది.

అదనంగా, డీహైడ్రేషన్ మరియు తగినంత నీరు త్రాగకపోవడం కూడా దీనికి ఒక కారణం, కాబట్టి మీరు ప్రతిరోజూ కనీసం 3 లీటర్ల నీరు త్రాగాలి.

**నోటిలో ఉప్పు రుచిని ఎలా వదిలించుకోవాలి?**

కింది చిట్కాలు మరియు ఉపాయాలు మీ నోటిలో ఉప్పు రుచిని వదిలించుకోవడానికి మీకు సహాయపడతాయి. మీరు ఈ దశలను క్రమం తప్పకుండా అనుసరిస్తే, మీరు తక్షణ పరిష్కారం పొందవచ్చు.

మద్యం సేవించడం తగ్గించండి. మీరు మద్యపానానికి దూరంగా ఉండగలిగితే, ఇది మరింత త్వరగా పరిష్కరించబడుతుంది.

ఆహారంలో ఉప్పు తగ్గించి, నీరు తీసుకోవడం పెంచాలి.

కనీసం 3 నెలల పాటు క్రమం తప్పకుండా మల్టీవిటమిన్ సప్లిమెంట్లను తీసుకోండి.

పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండండి.

మసాలా మరియు వేడి ఆహారాలకు దూరంగా ఉండండి.

తరచుగా చల్లటి నీటితో పుక్కిలించండి.

ఉప్పగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి.

ఇది టూత్‌పేస్ట్ వల్ల వస్తుందని మీకు అనిపిస్తే, మీ టూత్ బ్రష్ మరియు టూత్‌పేస్ట్‌ను మార్చండి.

రోజుకు కనీసం 4 సార్లు నోరు కడుక్కోవాలి.

**అదనపు యూరిక్ యాసిడ్ నోటిలో ఉప్పు రుచిని కలిగిస్తుందా?**

అవును, శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక స్థాయిలో ఉంటే, అది నోటిలో లవణం రుచిని ప్రేరేపిస్తుంది. బహుశా ఆహారంలో ఇప్పటికీ ఎక్కువ ఉప్పు సీరం యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం, జుట్టు రాలడం మరియు జుట్టు అకాల బూడిద రంగులోకి మారవచ్చు. మరియు అధిక యూరిక్ యాసిడ్ గౌట్‌కు కారణమవుతుంది. కాబట్టి దీన్ని సరిచేయడానికి, ఉప్పు తీసుకోవడం తగ్గించడంతో పాటు, గౌట్ చికిత్స మరియు ప్రతిరోజూ కనీసం 3 లీటర్ల నీరు త్రాగాలి.

**ఆయుర్వేదం ఏం చెబుతోంది?**

శరీరంలోని కఫం అణువుల పరిమాణం పెరగడం వల్ల నోటిలో అధిక ఉప్పు రుచి ఏర్పడుతుంది. సాధారణంగా ఇది నోటిలో రెండు రకాల రుచులను ప్రేరేపిస్తుంది.

**ఉప్పు రుచి**

ఇప్పుడు ఉప్పు రుచి గురించి వివరంగా మాట్లాడుదాం. కఫా మరియు పిట్టా అధికంగా ఉండే ఆహారాలు నోటిలో ఉప్పు రుచిని కలిగిస్తాయని ఆయుర్వేదం నమ్ముతుంది. అందువల్ల, ఆయుర్వేదం మొదటి చికిత్సగా ఉప్పు మరియు లవణం గల ఆహారాన్ని తగ్గించాలని సిఫార్సు చేస్తుంది. కఫా మరియు పిత్త దోషం ఉన్నవారికి నివారణలు:

ఉప్పు, ఉప్పగా ఉండే ఆహారాన్ని తగ్గించండి.

జీర్ణశక్తిని పెంచడానికి చేదు మరియు ఘాటైన మూలికలను ఆహారంలో చేర్చుకోండి.

కాలేయాన్ని సరిచేసే మందులు

పిట్టా మరియు కఫాను శాంతింపజేసే మందులు

**నోటిలో ఉప్పు రుచిని తగ్గించే మూలికలు:**

ఏలకులు, దాల్చిన చెక్క, మిరియాలు, ఉసిరికాయ.

**నోటిలో ఉప్పు రుచికి సహజ నివారణలు:**

పై మూలికలను వివిధ రకాలుగా తయారుచేసి తీసుకోవడం ద్వారా నోటిలోని ఉప్పు రుచిని దూరం చేసుకోవచ్చు. ఇప్పుడు ఆ హెర్బల్ ఉత్పత్తులను ఎలా వినియోగించాలో చూద్దాం.

**దాల్చిన చెక్క టీ**

2 గ్రాముల దాల్చిన చెక్క పొడిని తీసుకోండి. ఒక పాత్రలో ఒక గ్లాస్ నీళ్లు పోసి అందులో దాల్చిన చెక్క పొడి వేయాలి. ఈ నీటిని 5 నిమిషాలు బాగా మరిగించి వడగట్టాలి. తర్వాత గోరువెచ్చగా ఉండగానే దానికి 1 టీస్పూన్ తేనె కలుపుకుని తాగాలి. కనీసం 10 రోజుల పాటు ఈ డ్రింక్ ను నిరంతరం తాగడం వల్ల నోటిలో ఉప్పు రుచి సమస్య నుండి శాశ్వతంగా బయటపడవచ్చు.

**ఏలకులు:** ఏలకులు సువాసనగల సుగంధ ద్రవ్యం. నోటిలో నమలడం వల్ల నోటి రుచి మారుతుంది. ముఖ్యంగా నోటిలోని లవణీయతను తగ్గించడంలో ఇది ఎంతగానో సహకరిస్తుంది.

**గూస్బెర్రీ :** నోటిలోని ఉప్పు రుచిని పోగొట్టడానికి ఉసిరికాయ ఒక అద్భుతమైన ఔషధం. ఉసిరికాయను జ్యూస్ చేసి లేదా అలాగే తినవచ్చు. కానీ దాని కోసం మీరు 30 రోజుల పాటు రోజూ రెండుసార్లు ఉసిరికాయను తినాలి.

# డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవాలంటే రోజూ ఈ పండు ఒకటి తినండి




డెంగ్యూ అనేది మిమ్మల్ని సులభంగా బలహీనపరిచే ఒక వ్యాధి మరియు సరిగ్గా నిర్వహించకపోతే, అది ప్రాణాంతకంగా మారుతుంది. కాబట్టి డెంగ్యూ వ్యాధిని నయం చేయడంలో ఆహారం చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. శీఘ్ర వైద్యం ప్రోత్సహించడానికి మరియు రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి, జాగ్రత్తగా ఆహారాన్ని అనుసరించడం మరియు విటమిన్లు మరియు పోషకాలు అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం అవసరం.

రికవరీని వేగవంతం చేయడానికి మరియు నిర్జలీకరణాన్ని నివారించడానికి రోగులు సరైన విశ్రాంతి తీసుకోవాలని మరియు పుష్కలంగా ద్రవాలు త్రాగాలని సూచించినప్పటికీ, బలాన్ని తిరిగి పొందడంలో సహాయపడే కొన్ని సూపర్ ఫుడ్స్ ఉన్నాయి. ఈ పోస్ట్‌లో, డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి మరియు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఎలాంటి పండ్లు మీకు సహాయపడతాయో చూద్దాం.

**డెంగ్యూ నుండి త్వరగా కోలుకోవడానికి 7 ఉత్తమ పండ్లు:**

**బొప్పాయి :** బొప్పాయి రసం జీర్ణ ఎంజైమ్‌లు పపైన్ మరియు చైమోపాపైన్‌లకు మంచి మూలం, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, ఉబ్బరం ఆపుతుంది మరియు ఇతర జీర్ణ సమస్యలకు చికిత్స చేస్తుంది. బొప్పాయి ఆకులు డెంగ్యూతో పోరాడటానికి అత్యంత సిఫార్సు చేయబడిన ఔషధం మరియు విస్తృతంగా వినియోగించబడతాయి. 30ml బొప్పాయి ఆకు సారం ప్లేట్‌లెట్ కౌంట్‌ను పెంచడం ద్వారా డెంగ్యూ చికిత్సలో సహాయపడుతుంది.

**అరటిపండు:** అరటిపండ్లు సులభంగా జీర్ణమయ్యే పండ్ల వర్గంలోకి వస్తాయి. డెంగ్యూ ప్రభావం నుండి త్వరగా కోలుకోవడానికి, రోగులు సులభంగా జీర్ణమయ్యే మరియు పోషకమైన ఆహారాన్ని తీసుకోవాలని మరియు సమతుల్య ఆహారాన్ని నిర్వహించాలని సూచించారు. జీర్ణక్రియకు ఉత్తమమైన ఆహారాలలో ఒకటి కాకుండా, పొటాషియం, విటమిన్ బి6 మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి, ఇవి అనారోగ్యం నుండి కోలుకోవడంలో బాగా పనిచేస్తాయి.

**దానిమ్మ :** దానిమ్మపండులో ఐరన్ ఎక్కువగా ఉండటం ప్రత్యేకత. ఇది డెంగ్యూ జ్వరం నుండి కోలుకోవడానికి అవసరమైన ఆరోగ్యకరమైన ప్లేట్‌లెట్ కౌంట్‌ను సంరక్షించడంలో సహాయ పడుతుంది. దీని వినియోగం శరీరంపై మొత్తం సానుకూల ప్రభావాన్ని కలిగి ఉంటుందిబీ ఇది అలసట మరియు బలహీనతతో పోరాడుతుంది, ఇది డెంగ్యూలో సాధారణం మరియు తీవ్రమైన దశ నుండి కోలుకున్న తర్వాత చాలా వారాల పాటు ఉంటుంది.

**కివి :** వివిధ అధ్యయనాల ప్రకారం, కివి పండు డెంగ్యూ జ్వరం మరియు ఇతర సారూప్య లక్షణాలపై బలమైన చికిత్సా ప్రభావాన్ని కలిగి ఉన్నట్లు కనుగొనబడింది. ఇది రాగిని కలిగి ఉంటుంది, ఇది ఆరోగ్యకరమైన ఎర్ర రక్త కణాలను ఉత్పత్తి చేయడానికి మరియు సంక్రమణకు నిరోధకతను మెరుగుపరచడానికి కీలకమైనది. ఇది పొటాషియం, విటమిన్ ఈ మరియు విటమిన్ ఎ యొక్క గొప్ప మూలం, ఇది శరీరం యొక్క ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడుతుంది. డెంగ్యూ వంటి వాటితో పోరాడడంలో సహజ రోగనిరోధక శక్తి ముఖ్యమైనది, ఎందుకంటే ఇందులో విటమిన్ సి మంచి మొత్తంలో ఉంటుంది.

**కొబ్బరి నీళ్లు:** ఇది అవసరమైన ఖనిజాలు మరియు ఎలక్ట్రోలైట్‌లను అందించే సహజ నీటి వనరు. చాలా సందర్భాలలో, డెంగ్యూ తరువాత డీహైడ్రేషన్ వస్తుంది మరియు కొబ్బరి నీళ్లలో శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి తగినంత ఖనిజాలు మరియు లవణాలు ఉంటాయి. త్వరగా కోలుకోవడానికి చాలా ద్రవం తీసుకోవడం సిఫార్సు చేయబడింది మరియు శరీరం వేగంగా నయం చేయడంలో సహాయపడే అవసరమైన మరియు తక్షణమే లభించే ద్రవాలలో కొబ్బరి నీరు ఒకటి.

**ఆరెంజ్:** సిట్రస్ పండ్లు డెంగ్యూ రోగులకు ప్రయోజనకరంగా ఉన్నాయని తేలింది. మాల్టాలో యాంటీఆక్సిడెంట్లు మరియు విటమిన్ సి అధికంగా ఉంటాయి. డెంగ్యూ ఇన్ఫెక్షన్ ఉన్న రోగులు నిర్జలీకరణానికి గురవుతారు మరియు మాల్టా శరీరం హైడ్రేట్ గా ఉండటానికి, అలసటతో పోరాడటానికి మరియు రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయ పడుతుంది. రోగి యొక్క రోజువారీ ఆహారంలో ఒక సాధారణ కప్పు మాల్టా జ్యూస్ జోడించడం వలన వారి రోగనిరోధక శక్తిని గణనీయంగా బలోపేతం చేయవచ్చు.

**డ్రాగన్ పండు:** శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు, అధిక ఫైబర్ మరియు ఇనుముతో నిండిన ఇది విటమిన్ సి యొక్క గొప్ప మూలం. ఇది రోగుల సెల్యులార్ రోగనిరోధక శక్తిని పెంచుతుంది మరియు డెంగ్యూ హెమరేజిక్ జ్వరం నుండి రక్షిస్తుంది. డెంగ్యూ జ్వరం తరచుగా ఎముకలలో తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది మరియు డ్రాగన్ ఫ్రూట్ ఎముకల బలాన్ని పునరుద్ధరించడంలో సహాయపడుతుంది మరియు దాని శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాల కారణంగా హిమోగ్లోబిన్‌ను పెంచుతుంది.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు శ్రీరామరక్ష



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** సీఎం వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా గురువారం పరవాడ మండలం నాయుడుపాలెం పంచాయతీ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పైల మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి వైకాపా ప్రభుత్వం పెద్దపీట వేసిందని, జగనన్న ఆరోగ్య సురక్ష-ప్రజల ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్రంలోని ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలని జగనన్న ఆరోగ్య సురక్ష పేరుతో గ్రామ గ్రామాన వైద్య శిబిరాలు నిర్వహించిస్థానిక వైద్యులతో పాటు,స్పెషలిస్టులతో ప్రజల చెంతకే వైద్య పరీక్షలు,ఉచితంగా మందుల పంపిణీకి శ్రీకారం చుట్టారని, ప్రజలందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మెరుగైన వైద్య సేవలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బూన అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామారావు, మండల జే సి ఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు, నాయుడు పాలెం సర్పంచ్ కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, కో ఆప్షన్ సభ్యులు మైలపల్లి అప్పన్న, మాజీ ఆర్ఇసిఎస్ చైర్మన్ చల్ల కనకరావు, వైద్య అధికారి కనక అప్పారావు, ప్రభుత్వ అధికారులు, పంచాయతీ కార్యదర్శి రమేష్, మురళి పట్నాయక్, వై.సి.పి నాయకులు రాజేష్, వైద్య సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# హిందూ వివాహాలపై హైకోర్టు సంచలన వ్యాఖ్యలు!



భారతదేశంలో పెళ్లికి ఒక విశిష్టత ఉంది. ఏ మతానికి చెందిన వివాహాలయినా సంప్రదాయాలు, ఆచారాలు, కట్టుబాట్లకు లోబడి జరుగుతాయి. ఇక హిందూ వివాహాల గురించి చెప్పాల్సిన పనిలేదు. పెళ్లి చూపుల నుంచి లగ్నం పెట్టుకోవడం, పసుపు కొట్టడం, పెళ్లి కూతురు, పెళ్లి కొడుకుని చేయడం, మెహందీ, సంగీత్, వివాహం, తర్వాత నోము (వ్రతం), 16 రోజుల పండుగ ఇలా ప్రతిదీ ప్రత్యేకమే.

పెళ్లంటే ఐదు రోజుల వేడుక. ఇందులో తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు ఇలా ఎన్నో ముడిపడి ఉంటాయి. ఈ నేపథ్యంలో అలహాబాద్ హైకోర్టు తాజాగా సంచలన వ్యాఖ్యలు చేసింది. సప్తపది, ఆచారాలు లేకుండా జరిగే పెళ్లిళ్లు అసలు చెల్లవని సంచలన తీర్పు ఇచ్చింది.

దీంతో ఇకపై ఆచారాలు, సంప్రదాయాలు పాటించకుండా తూతూ మంత్రంగా చేసుకోవడం కుదరదు. వాటికి గుర్తింపు కూడా ఉండదని అలహాబాద్ హైకోర్టు తేల్చిచెప్పినట్టయింది. అలాగే ఇలాంటి పెళ్లిళ్లపై వచ్చే కేసులకు సంబంధించి ఈ ఆదేశాలు ప్రామాణికం కానున్నాయి. ఆచారాలు లేకుండా జరిగిన ఓ పెళ్లికి సంబంధించి దాఖలైన పిటిషన్ విచారించిన అలహాబాద్ హైకోర్టు ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

విడాకులు తీసుకోకుండానే విడిపోయిన తన భార్య రెండో వివాహం చేసుకుందని ఒక వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. 2017లో పిటిషనర్ సత్యం సింగ్‌కు స్మృతి సింగ్ తో ఘనంగా పెళ్లి జరిగింది. అయితే ఆమె అత్తమామల ఇంటిని విడిచిపెట్టి, కట్నం కోసం వేధింపులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తూ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఆ తర్వాత ఆమె రెండో పెళ్లి చేసుకుందని సత్యం సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అంతేకాకుండా హైకోర్టులో పిటిషన్ వేశాడు.

దీనిపై విచారణ జరిపిన అలహాబాద్ హైకోర్టు ఆ పెళ్లిని రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఈ కేసుపై న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కుమార్ సింగ్ విచారణ జరిపారు. ఈ సందర్భంగా పెళ్లి అనే పదానికి సరైన ఆచారాలతో, సంప్రదాయాలతో వివాహాన్ని జరుపుకోవడం అని అర్థం వస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అలా ఆచారాలు, సంప్రదాయాలతో జరగకపోతే మాత్రం దాన్ని పెళ్లి అనలేమని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

పెళ్లి అనేది చెల్లుబాటు అయ్యే వివాహం కాకపోతే చట్టం ప్రకారం అది వివాహం కిందకు రాదని అలహాబాద్ హైకోర్టు వెల్లడించింది. హిందూ చట్టం ప్రకారం సప్తపది వేడుక పెళ్లిని చెల్లుబాటుగా గుర్తించేందుకు అవసరమైన వాటిల్లో ఒకటిగా పేర్కొంది. కానీ పిటిషన్ వేసిన వ్యక్తి విషయానికి సంబంధించిన పెళ్లిలో అలాంటి వేడుక ఏమీ జరగలేదని హైకోర్టు తెలిపింది. కాబట్టి ఈ పెళ్లి చెల్లుబాటు కాదని స్పష్టం చేసింది. 1955 నాటి వివాహ చట్టం ప్రకారం సప్తపది వేడుకలు, ఆచారాలు జరిగితేనే పెళ్లిగా దాన్ని గుర్తిస్తారని వెల్లడించింది.

# ఇంటినుంచే ఓటు వేయవచ్చు!




ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలంగాణలో ఎన్నికల కమిషన్ సందడి మొదలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా కొత్త ఓట్లు చేర్చడం, దొంగ ఓట్లు తొలగించడంతో పాటు వివిధ రకాలా కార్యక్రమాలన్నీ పూర్తి చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన తాజాగా ముగిసింది.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలపై సమీక్ష కోసం రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ఎన్నికల సంఘం పర్యటన తాజాగా ముగిసింది. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ (సీఈసీ) ఇతర కమిషనర్లతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన వెల్లడించారు. అందులో ముఖ్యంగా ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం తీసుకొచ్చినట్లు తెలిపారు.

అవును! దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో సీనియర్ సిటిజన్లు ఇంటినుంచే ఓటు వేసే సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ మేరకు సీఈసీ కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా పోలింగ్ బూత్ లకు రాలేని సీనియర్ సిటిజన్లు, 40శాతం కంటే ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యాంగులకు ఇంటి నుంచే ఓటు వేసే అవకాశం కల్పించనున్నారు.

అయితే ఈ ఆప్షన్ పొందాలంటే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన ఐదురోజుల్లోగా 12డి ఫారం కింద దరఖాస్తు చేసుకోవాలి. ఒకవేళ పోలింగ్ బూత్ కి వస్తామంటే మాత్రం ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని సీఈసీ తెలిపారు.

ఇక 2022-23లో తెలంగాణలో 22 లక్షల ఓట్లను తొలగించామని తెలిపిన సీఈసీ మరణాలు ఉన్నా ధృవీకరణ పత్రం అందిన తర్వాతే ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించామని అన్నారు. ఇదే సమయంలో పారదర్శకంగా ఓటర్ల జాబితా రూపొందించామని తెలిపిన ఆయ, ప్రతి ఒక్కరూ ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు. తెలంగాణలో 35, 356 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

తెలంగాణలో ఓటర్ల సంఖ్య 3.17 కోట్లు ఉన్నట్లు తెలిపిన రాజీవ్ కుమార్ స్త్రీ, పురుష ఓటర్లు దాదాపు సమానంగా ఉండటం శుభపరిణామమని అన్నారు. ఇదే సమయంలో యువ ఓటర్ల సంఖ్య 8 లక్షలు దాటడం (8,11,640) ప్రశంసనీయమని తెలిపారు. ఇదే క్రమంలో 80ఏళ్లకు పైబడిన వాళ్ళు 4.43 లక్షల మంది ఉండగా 100 ఏళ్లు దాటిన ఓటర్ల సంఖ్య 7,689గా ఉన్నట్లు సీఈసీ పేర్కొన్నారు.

ప్రకటనలు సోషల్ మీడియాలో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయని, అదేవిధంగా అక్రమంగా నగదు - మద్యం సరఫరా చేస్తే కఠినమైన చర్యలు ఉంటాయని అన్నారు. ఇదే సమయంలో ఆన్ లైన్ లో నగదు బదిలీల పై ఎన్నికల కమిషన్ నిఘా ఉంటుందని ఇదే సమయంలో ఎలిప్యాడ్స్, ఎయిర్పోర్ట్స్ లో ప్రత్యేక నిఘా ఉందని అన్నారు.

ఇదే సమయంలో అక్రమంగా నగదు మద్యం సరఫరా చేస్తే "సి విజిల్" యాప్ లో ఫొటో పెడితే 100 నిమిషాల్లో చర్యలు ఉంటాయని, ప్రతీ ఒక్కరూ ఓటర్ హెల్ప్ లైన్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని సూచించారు.

తెలంగాణలో మూడు రోజులపాటు పర్యటించిన కేంద్ర ఎన్నికల సంఘం వివిధ రాజకీయ పార్టీలు, చీఫ్ సెక్రటరీ, డీజీపీ, జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో సమావేశమైంది. ఇదే సమయంలో రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించింది. అనంతరం రాష్ట్ర ఓటర్ల జాబితాను సైతం ప్రకటించింది. ఈ సందర్భంగా సీఈసీ ఈ వివరాలు వెల్లడించారు.

# ఎంత సమయమైనా ప్రతి ఒక్కరికీ తనిఖీలు తప్పనిసరి



విజయనగరం: జగనన్న ఆరోగ్య సురక్ష కాంప్‌లకు వచ్చిన ప్రజలందరికి ఎంత సమయమైనా తప్పకుండా తనిఖీలు చేసే పంపాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. గురువారం కలెక్టర్ పూసపాటిరేగ మండలం గుంపామ్ లో, డెంకాడ మండలం బొడ్డవలస గ్రామాల్లో ఏర్పాటు చేసిన సురక్ష శిబిరాలను తనిఖీ చేశారు.

పూసపాటిరేగ గుంపామ్‌లో 364 మంది నమోదు చేసుకున్నారు. శిబిరం వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్, ఓపి రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందులిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్, కంటి పరీక్షా కేంద్రాలను కలెక్టర్ సందర్శించారు. రోగులతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కళ్లద్దాలను పంపిణీ చేశారు.

వైద్యులతో మాట్లాడుతూ ఏడు రకాల పరీక్షలను నిర్వహించి, హెల్త్ ప్రొఫైల్‌లో వారి వివరాలను నమోదు చేయాలని, అవసరమైన వారికి కేస్ షీట్లను అందించాలని తెలిపారు. శిబిరాల్లో ఇసిజితో సహా మొత్తం 14 రకాల పరీక్షలను నిర్వహించి, 105 రకాల మందులను ఉచితంగా ఇవ్వాలని తెలిపారు. కంటి పరీక్షలను కూడా నిర్వహించి, అవసరమైనవారికి ఉచితంగా కళ్లద్దాలను కూడా అందజేసారు. బోడ్డవలస శిబిరంలో 300 మంది వారి పేర్లను నమోదు చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ డా.భాస్కర రావు, ఐ.సి.డి.ఎస్. పి.డి శాంత కుమారి, పూసపాటి రేగ ఎం.పి.డి.ఓ రాధిక, తహసీల్దార్ భాస్కర రావు, ఎం.పి.పి కల్యాణి, వైద్యులు, స్పెషలిస్టు వైద్యులు, ఐ.సి.డి.ఎస్ సిబ్బంది పాల్గొన్నారు. డెంకాడ మండల తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎం.పి.డి.ఓ స్వరూప రాణి, ఎం.పి.పి బంటుపల్లి వాసుదేవ రావు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాడ్మింటన్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో భారత షట్లర్లు తారా షా మరియు ఆయుష్ శెట్టి





న్యూఢిల్లీ: గురువారం తెల్లవారు జామున యుఎస్ఎలోని స్పోకేన్‌లో జరుగుతున్న బిడబ్ల్యూఎఫ్ ప్రపంచ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో మూడవ రోజు భారత జూనియర్ షట్లర్లు 16వ రౌండ్‌కు చేరుకున్నారు, ఆయుష్ శెట్టి మరియు తారా షా తమ విజయాల పరుగును కొనసాగించారు.

BAI, SAI, REC మరియు Yonex మద్దతుతో, ప్రతిష్టాత్మక ఈవెంట్ యొక్క మూడవ రోజు భారత షట్లర్లు అత్యుత్తమంగా ఉన్నారు.

బాలికల సింగిల్స్ మ్యాచ్‌లో టోర్నీలో మూడో సీడ్‌గా ఉన్న తారా షా 30 నిమిషాలపాటు హోరాహోరీగా సాగిన పోరులో కెనడా క్రీడాకారిణి అలెనా యుపై 23-21, 21-16 స్కోర్‌లతో గట్టిపోటీతో విజయం సాధించింది.

బాలుర సింగిల్స్ విభాగంలో ఇండోనేషియా ఆటగాడు మహ్మద్ రెజా అల్ ఫజ్రీ నుంచి ఆయుష్ శెట్టికి గట్టి సవాలు ఎదురైంది. మొదటి గేమ్‌లో ఓడిపోయిన తర్వాత ముహమ్మద్ బలమైన పునరాగమనాన్ని ప్రదర్శించినప్పటికీ, ఆయుష్ గొప్ప ప్రశాంతతను ప్రదర్శించి చివరికి 21-14, 13-21, 21-19తో టైను కైవసం చేసుకున్నాడు.

మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో సాత్విక్ రెడ్డి కానపురం, వైష్ణవి ఖడ్కేకర్ జోడీ సింగపూర్‌కు చెందిన ఎన్గే జూ జిన్, జియావో ఎన్ హెంగ్‌తో తలపడింది. ప్రారంభంలో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, వారు అద్భుతమైన పునరాగమనాన్ని ప్రదర్శించారు మరియు చివరి గేమ్‌లో 19-21, 21-10, 21-7 స్కోర్‌లతో విజయం సాధించారు. మరో మిక్స్‌డ్ డబుల్స్ టైలో సమరవీర్-రాధికా శర్మ 21-19, 21-18తో మలేషియాకు చెందిన బ్రయాన్ జెరెమీ గూంటింగ్-చాన్ వెన్ త్సేపై వరుస గేముల్లో విజయం సాధించారు.

బాలికల సింగిల్స్ విభాగంలో ఉన్నతి హుడా 13-21, 13-21 స్కోరుతో టోర్నీ టాప్ సీడ్ జపాన్‌కు చెందిన టొమోకా మియాజాకి చేతిలో బెస్ట్‌గా నిలిచింది. బాలుర సింగిల్స్‌లో తుషార్ సువీర్ ఇండోనేషియాకు చెందిన నాలుగో సీడ్ అల్వి ఫర్హాన్‌తో తలపడి 16-21, 19-21 తేడాతో ఓటమి చవిచూశాడు.

బాలికల డబుల్స్ విభాగంలో, డబుల్స్ జోడీ అయిన వెన్నల కలగొట్ల & శ్రియాన్షి వలిశెట్టి, తన్వీ శర్మ & రాధిక శర్మలు వరుసగా ఐదో సీడ్ మరియు మూడో సీడ్ జోడీపై ఓడిపోయారు.

కాగా, బాలుర డబుల్స్ కోర్టులో నికోలస్ రాజ్-తుషార్ సువీర్ జంట 21-10, 21-16 స్కోరుతో 21-10, 21-16తో స్పెయిన్‌కు చెందిన డేనియల్ ఫ్రాంకో-రోడ్రిగో సంజుర్జో జంటపై వరుస గేముల్లో గెలుపొందగా, దివ్యమ్ అరోరా, మయాంక్ రాణా ఎస్టోనియాకు చెందిన ఆండ్రీ హుగోమిని ఓడించారు. థీమాస్ 21-19, 21-15తో తదుపరి రౌండ్‌కు చేరుకుంది.

ఆయుష్ శెట్టి మరియు తారా షా నాలుగు డబుల్స్ జోడీతో కలిసి తదుపరి రౌండ్ 16లో ఆడతారు.

# చంద్రబాబు అరెస్టులో బీజేపీ పాత్రపై సుజనా క్లారిటీ!



స్కిల్ డెవలప్‌మెంట్ స్కాం కేసులో అరెస్టైన చంద్రబాబు ప్రస్తుతం రాజమండ్రి సెంట్రల్ జైల్లో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సంగతి తెలిసిందే. 25రోజులుగా చంద్రబాబు జైలు జీవితం గడుపుతున్నారు. చంద్రబాబు అరెస్ట్ వెనుక కేంద్రంలోని పెద్దల హస్తం ఉందని, వారి మద్దతు లేనిదే ఈ పని జరిగేది కాదని రకరకాల కథనాలు వస్తున్నాయి.

మోడీ మద్దతు లేకుండా, అమిత్ షా అనుమతి లేకుండా చంద్రబాబు అరెస్ట్ అసాధ్యం అనే కామెంట్లు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో అయ్యన్న పాత్రుడు వంటి టీడీపీ నేతలు సైతం ఏపీలో ఏమి జరుగుతుందో ఢిల్లీలోని పెద్దలకు తెలియదా, వారికి తెలియకుండానే జరుగుతుందా అనే కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో చంద్రబాబు అరెస్టులో బీజేపీ పాత్రపై సుజనా చౌదరి స్పందించారు.

చంద్రబాబు అరెస్టు వ్యవహారంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి సుజనా చౌదరి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా చంద్రబాబు అరెస్ట్ వెనుక కేంద్రం ఆశీస్సులు లేవని సుజనా చౌదరి క్లారిటీ ఇచ్చారు. దేశంలో బీజేపీ అతి పెద్ద పార్టీ అని, ఏపీలో బీజేపీకి నష్టం జరుగుతోందన్న ఆవేదన తమకూ ఉందని సుజనా చౌదరి తెలిపారు.

బీజేపీపై ఆంధ్రప్రదేశ్ ప్రజలు కొంత ఆగ్రహంగా ఉన్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన సుజనా చౌదరి చంద్రబాబు కేసు కోర్టులో విచారణలో ఉండటం వల్ల ఎక్కువగా స్పందించడం లేదని చెప్పుకొచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంలో సీఐడీ ఒక భాగం అని స్పష్టం చేశారు.

అనంతరం చంద్రబాబుకు కాస్త సపోర్ట్‌గా, జగన్‌కు పూర్తి వ్యతిరేకంగా మాట్లాడే ప్రయత్నం చేశారు సుజనా చౌదరి. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. ఏపీలో జరుగుతోన్న వాటితో బీజేపీకి సంబంధం లేదని సుజనా చౌదరి చెప్పుకొచ్చారు.

ఈ క్రమంలో మాట్లాడుతున్న వివిధ వర్గాల అభిప్రాయాల ప్రకారం, ఈసారి రాష్ట్రంలో వైసీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా రాదని చెప్పడం గమనార్హం. ఇక, రాష్ట్రంలో ఉన్న రాజకీయ పరిస్థితుల్లో ఒక పక్క వైసీపీ ఉంటే మరో పక్క టీడీపీ - జనసేన ఉన్నాయని, మిగిలిన పార్టీలు పెద్దగా ప్రభావితం చేయగలిగే పరిస్థితుల్లో లేవని బీజేపీ నేత సుజనా చౌదరి అభిప్రాయపడ్డారు.

## సమీక్షా సమావేశంలో పాల్గొన్న వై.విసుబ్బారెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ ఉత్తర నియోజకవర్గం మాధవస్వామి కల్యాణ మండపంలో జెసిఎస్ మండలం-4 (48,49,50 వార్డులకు) సంబంధించి సమీక్షా సమావేశం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ముఖ్య అతిథిగా విశాఖపట్నం, అనకాపల్లి, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు పాల్గొన్నారు.

# భారత్‌తో సంబంధాలు దెబ్బతినొచ్చు అమెరికా రాయబారి



భారత్-కెనడా మధ్య వివాదం చివరికి ఏ మలుపు తీసుకుంటుందో అర్థం కాకుండా ఉంది. ఖలిస్థానీ ఉగ్రవాది (కెనడా దృష్టిలో నేత, సొంత పౌరుడు) హర్దీప్ సింగ్ నిజ్జర్‌ను జూన్ నెలలో గుర్తు తెలియని వ్యక్తులు కాల్చి చంపగా, భారత ఏజెంట్లే ఈ పని చేసినట్టు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ఆరోపించడం తెలిసిందే. ఇందుకు సంబంధించి బలమైన ఆధారాలు ఉన్నాయంటూ, ఇదే విషయాన్ని ఐదు దేశాల ఇంటెలిజెన్స్ కూటమి (ఫైవ్ ఐస్/అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బ్రిటన్, కెనడా)కి నివేదించారు.

ఈ ఆరోపణలను భారత్ తీవ్రంగా ఖండించింది. ఆధారాలుంటే తమకు అందించాలని, తప్పకుండా పరిశీలిస్తామని ప్రకటించింది. దీనిపై కెనడా దర్యాప్తునకు భారత్ సహకరించాలని అమెరికా సూచించింది. దీనిపై భారత్ వైఖరిని అమెరికా జాతీయ భద్రతా సలహాదారు, అమెరికా విదేశాంగ మంత్రికి విదేశాంగ మంత్రి జైశంకర్ తెలియజేశారు. ప్రపంచంలో భవిష్యత్ సూపర్ పవర్ కానున్న భారత్‌తో సంబంధాలకే అమెరికా ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వొచ్చన్న విశ్లేషణ పలువురు నిపుణుల నుంచి వ్యక్తమైంది. ఈ దౌత్య వివాదం కెనడాకే నష్టం చేయవచ్చన్న అభిప్రాయం వినిపించింది.

కానీ, భారత్ లో అమెరికా రాయబారి ఎరిక్ గార్సెట్టి తాజా వ్యాఖ్యలు కెనడాకే మద్దతు పలికేలా ఉన్నాయి. తన దేశ బృందంతో గార్సెట్టి పంచుకున్న అభిప్రాయాలు వెలుగు చూశాయి. కెనడాతో దౌత్య వివాదం ఫలితంగా భారత్-అమెరికా మధ్య సంబంధాలు కొంత కాలానికి దెబ్బతినొచ్చని గార్సెట్టి పేర్కొన్నారు. భారత్‌తో సంబంధాలను అమెరికా తగ్గించుకోవచ్చన్నారు. ఈ విషయంలో అమెరికా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నట్టు పొలిటికో అనే పోర్టల్ కథనం పేర్కొంది. అయితే జోబైడెన్ ప్రభుత్వంలోని కొందరు మాత్రం భారత ప్రధాని నరేంద్ర మోదీతో సంబంధాలు సమీప కాలంలో మరింత సన్నిహితంగా ఉంటాయని నమ్ముతున్నారు.

# పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ 4వ వార్షికోత్సవం



**పరవాడ , (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా మండల కేంద్రమైన పరవాడ సినిమా హాల్ జంక్షన్ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయము యొక్క 4వ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకములు, హెూమాలు ఆలయ నిర్వాహకులు జరిపించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## 6న మాకవరపాలెంలో "జగనన్నకు చెబుదాం"

### జిల్లా రెవిన్యూ అధికారి బి.దయానిధి

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** 6వ తేదీ శుక్రవారం మాకవరపాలెంలో జిల్లా కలెక్టర్ జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులు ఫిర్యాదులు స్వీకరిస్తారని అన్నారు. జాయింట్ కలెక్టర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారు. కావున ఆరోజు మాకవరపాలెం మండలం ప్రజలు తమ సమస్యలను అభ్యర్థులను తెలియజేయాలని ఆయన కోరారు.

## సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయంగా కృషి

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** సీఎం జగన్మోహన్ రెడ్డి పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. గురువారం బుచ్చయ్యపేట మండలం దిబ్బిడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శిబిరాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. శిబిరంలో పేదలకు అందిస్తున్న వైద్య సేవలు పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.

## పేదల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ-విప్ ధర్మశ్రీ

**చోడవరం, (విశాఖ సమాచారమ్):** పేదల ఆరోగ్యంపై వైసిపి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం నర్సయ్యపేట గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని చెప్పారు. ఏడు రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

# కింతలి వల్లపురం గోలిగడ్డ చెక్ డాం పరిశీలించిన డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్



**మాడుగుల, (విశాఖ సమాచారమ్):** మండలంలోని కింతలి, కింతల వల్లాపురం మీదుగా గోరిగడ్డ వద్ద నిర్మిస్తున్న చెక్ డ్యాం నిర్మాణ పనులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు, జిల్లా కలెక్టర్ రవి పటాన్‌శెట్టి పరిశీలించారు. సుమారు 12 లక్షల రూపాయలతోలి కేవలం రెండు నెలల కాలంలోనే పూర్తి నాణ్యత ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేయడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**కింతాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కలెక్టరు కితాబు**


ఉపముఖ్యమంత్రి, జిల్లా కలెక్టర్ పర్యటనలో భాగంగా కింతలిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఆరోగ్య కేంద్రంలోని ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. డిప్యూటీ సిఎం చొరవతో ఆసుపత్రిలో బెడ్లు, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్‌కి స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఉన్న సమావేశ మందిరాన్ని పరిశీలించి ఇచ్చారు. సమావేశ మందిరం ఆకర్షణగా ఉందని కలెక్టర్ కితాబునిచ్చారు.

# స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి కోరారు. బుధవారం జెసి చాంబర్లో జరిగిన సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె మాట్లాడుతూ ఈ వారం రోజులలో కొత్తగా నమోదు, అభ్యంతరాలు, సవరణలు కలిపి (ఫారం 6,7,8 లు) 1148 అందాయని చెప్పారు. ఇప్పటివరకు అందిన అభ్యర్థనలను పరిశీలించి నమోదు, తొలగింపులు దాదాపుగా పూర్తి చేశామన్నారు. మరణించిన ఓటర్లను కూడా గుర్తించి తొలగింపులు చేశామన్నారు. సరియైన డాక్యుమెంట్లు లేనందున ఇంకా కొన్ని పెండింగ్‌లో ఉంచడం జరిగిందన్నారు. ప్రదేశం మారిన వారిని కూడా దాదాపుగా మార్పు చేసినట్లు చెప్పారు. సవరణలన్నీ ఈఆర్వోల నెట్‌లో ఉంచడం జరిగిందన్నారు. ఈనెల 16వ తేదీ నుండి ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఫైనల్ లెవెల్ చెకింగ్ జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన గొ ర్లి సూరిబాబు (వైసిపి), సిహెచ్. నాగేశ్వరరావు (బిజెపి), డి.సతీష్ (కాంగ్రెస్), ఎస్.వి.వి. రామచంద్ర రావు (బీఎస్పీ), ఆర్.శంకర్రావు (సిపిఎం), ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, డి.టి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యా పిల్లలను చంపి, కానిస్టేబుల్ ఆత్మహత్య



**కడప:** ఆంధ్రప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కడపలోని కోపరేటివ్ కాలనీలో వెంకటేశ్వర్లు అనే కానిస్టేబుల్ భార్య, ఇద్దరు పిల్లలను తుపాకీతో కాల్చి చంపి, సూసైడ్ చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. కడప నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో వెంకటేశ్వర్లు కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. రైటర్‌గా విధులు నిర్వహిస్తున్న వెంకటేశ్వర్లు బుధవారం రాత్రి తుపాకీతో ఇంటికొచ్చాడు. అనంతరం అర్ధరాత్రి సమయంలో తన కుటుంబాన్ని కాల్చి చంపి, తాను కూడా కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురిచేసింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కడప నగరంలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న రైటర్ వెంకటేశ్వర్లు నిన్న రాత్రి 11గంటల వరకు కడప రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించాడు. అనతంతరం ఇంటికి వస్తూ తన సరెండర్‌లో ఉన్న తుపాకీని ఇంటికి తీసుకొని వచ్చారని కడప డీఎస్పీ షరీఫ్ తెలిపారు. ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో జరిగి ఉండవచ్చని పేర్కొన్నారు. వ్యక్తిగత కారణాలతోనే వెంకటేశ్వర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. ప్రాథమిక విచారణలో అన్ని తేలుతాయన్నారు. ఆత్మహత్యకు ముందు వెంకటేశ్వర్లు సూసైడ్ నోట్ రాశారని.. ఆత్మహత్యకు గల కారణాలను వివరంగా ప్రస్తావించారని విచారణ అనంతరం ఆ విషయాలన్నీ తేలుతాయన్నారు. ముఖ్యంగా రెండో భార్యకు సంబంధించి సూసైడ్ లెటర్‌లో రాసినట్లు డీఎస్పీ స్పష్టం చేశారు. అయితే, వెంకటేశ్వర్లు ఆత్మహత్యకు చేసుకోవడానికి ఉపయోగించిన తుపాకీ ఆయనది కాదని డీఎస్పీ షరీఫ్ తెలిపారు. నిన్న రాత్రి 11 గంటల వరకు పీఎస్‌లో వర్క్ చేసిన ఆయన వస్తూ ఎవరిదో పిస్తోలు తెచ్చుకున్నట్లు చెప్పారు. విచారణ తర్వాత అన్ని వివరాలను చెబుతామని తెలిపారు.

**రెండో భార్యే కారణమా?**

రైటర్ వెంకటేశ్వర్లు తాను చనిపోయే ముందు స్టాంప్ పేపర్లలో తన ఆత్మహత్యకు గల కారణాలను వివరంగా రాశారు. అందులో ముఖ్యంగా తనకు వచ్చే బెనిఫిట్స్ తన రెండో భారీకి చెందాలని అలానే తన ఉద్యోగాన్ని రెండో భార్య కుమారుడికి ఇవ్వాలని జిల్లా ఎస్పీకి రాశారు. గత కొంతకాలంగా కుటుంబ కలహాలతో ఇబ్బందులు పడుతున్నట్లు వెంకటేశ్వర్లు సూసైడ్ నోట్‌లో రాసి ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలుపుతున్నారు. చనిపోయిన వెంకటేశ్వర్లు మొదటి భార్యకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మొదటి అమ్మాయి బీటెక్ చదువుతుండగా రెండవ అమ్మాయి పదవ తరగతి చదువుతోంది.

రెండో భార్యకు ఒక కుమారుడు ఉన్నాడని ప్రాథమిక విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. సూసైడ్ నోట్లో రాసిన విధంగా తన బెనిఫిట్స్ అన్నీ కూడా రెండో భార్యకు వచ్చేలాగా చూడాలని సూసైడ్ నోట్ రాయడంతో పోలీసులు ఆ విషయం పైనా కూడా ఆరాతీస్తున్నారు. రెండో భార్య వల్లే ఈ ఆత్మహత్య జరిగి ఉంటుందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

కానిస్టేబుల్ సూసైడ్ సమాచారం అందుకున్న జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆత్మహత్యకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# వివేకానంద సంస్థ వారిని అభినందిస్తున్న వైవి సుబ్బారెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖ రీజనల్ కోఆర్డినేటర్, వైసీపీ నాయకులు వై.వి. సుబ్బారెడ్డిని వివేకా నంద సంస్థ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ యువ నాయకులు వాత్సవ, విశాఖ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు సంస్థ వారు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల గురించి, వృద్ధుల అనాథాశ్రమం గురించి, పేద విద్యార్థులకు సంస్థ వారు అందిస్తున్న ఉచిత విద్య గురించి, రక్తదాన శిబిరాల ఏర్పాటు చేసి, పేషెంట్లకు రక్తాన్ని అందించడం, వృద్ధులకు ప్రతినెలా బీపీ షుగర్ వైద్య శిబిరాలు కరోనా సమయంలో సంస్థ వారు అందించిన సేవలను గురించి, ప్రతిరోజు సంస్థ వారు చేస్తున్న నిత్య అన్నదానాలు గురించి సుబ్బారెడ్డికి తెలియపరిచారు. సుబ్బారెడ్డి గారు సంస్థ సేవలను గుర్తించి వివేకానంద సంస్థ వారిని, సంస్థ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి గారికి వివేకానంద సంస్థ మహిళా సభ్యులు వివేకానంద చిత్రపటాన్ని అందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు అప్పారావు గారు, మరియు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# దివ్యాంగ క్రికెట్ క్రీడాకారుడు సామ్యూల్‌కి అభినందన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** ఒరిస్సా రాష్ట్రంలో బుధవారం జరిగిన నేషనల్ డెఫ్ క్రికెట్ చాంపియన్ పోటిల్లో ఏపీ జట్టు తరుపున పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి సత్తా చాటిన గ్రామీణ ఆణిముత్యం బుచ్చయ్యపేట మండలం ఆర్. శివరాంపురం గ్రామానికి చెందిన మొల్లి సామ్యూల్‌ని విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ, రోలుగుంట ఎస్ఐ నాగకార్తీక్ పూలమాలలతో సత్కరించి అభినందించారు. సహకరించిన విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనందకుమార్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాసరావును అభినందించిన కర్రి వేణుమాధవ్



**భీమవరం:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌గా భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ రావును ప్రకటించడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణుమాధవ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గం లో బడుగు బలహీన వర్గాలకు ఎంతో అండగా నిలుస్తున్న గ్రంధి శ్రీనివాస్ రావు ప్రభుత్వ విప్‌గా రాష్ట్రంలో మరిన్ని సేవలు చేయాలని వేణుమాధవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు వింజమూరి భాస్కరరావు, లాయర్ కొమ్మోజు సతీష్, వైసీపీ బీసీ నాయకుడు కుప్పిలి వంశీకృష్ణ (వరం) పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## నేడు హుకుంపేటలో స్పందన

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ఈనెల 06వ తేదీ శుక్రవారం హుకుంపేటలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ప్రకటించారు. హుకుంపేట ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించే స్పందనకు జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని ఆదేశించారు. స్పందన కార్య క్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. స్పందన అనంతరం శాఖాధికారులు సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందితో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. హుకుంపేటలో స్పందన ఉన్నందున పాడేరులో స్పందన రద్దు చేయడం జరిగిందని, ప్రజలు గమనించి పాడేరులో స్పందనకు రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## యాంటీ లార్వాల్ ఆపరేషన్ కొరకు తాత్కాలిక సిబ్బంది నియామకం

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు కీటక జనిత వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా లాంటి వ్యాధులు నివారణ కొరకు జివిఎంసి పరిధిలో యాంటీ లార్వాల్ ఆపరేషన్ కొరకు 399 మంది సీజనల్ సిబ్బందిని నెల రోజుల (30 రోజులు) కొరకు తాత్కాలిక పద్ధతిపై నియమించడం జరిగిందని జివిఎంసి అదనపు కమీషనర్ డాక్టర్ వి.సన్యాసిరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారని బయాలజిస్ట్ సాంబమూర్తి గురువారం తెలియజేశారు. డెంగ్యూ తీవ్రతను బట్టి సీజనల్ సిబ్బందిని కొనసాగించడం లేదా తొలగించడం జరుగుతుందని, కావున ప్రస్తుతం నియమించిన సిబ్బంది తాత్కాలిక ప్రతిపాదికన మాత్రమే నియమించడం జరిగిందని, అందుకు వారు ఎటువంటి దళారుల మాటలకు గాని, ప్రలోభాలకు మోసపోవద్దని జివిఎంసి అదనపు కమిషనర్ తెలిపారని బయాలజిస్ట్ తెలిపారు.

## తిరుగుబోతులు - త్రాగుబోతులు!

పవిత్రమైనదీరోజు
గురుపూజోత్సవ దినం
పుణ్యమైన ఆరాధనోత్సాహం
గురుదేవులు తమ కర్తవ్యాన్ని
బాధ్యతలను, కర్తవ్యాన్ని
తెలివిని, సర్వ శక్తుల్ని వొడ్డి
సూదంటురాయి నిశిత దృక్కులు
చీమచిటుక్కుమనే శబ్దాల్ని
కంఠంలో శక్తి, సభ్యతని
మేధస్సుని క్రోడీకరించి, సంస్కారంతో
విద్యార్థుల్ని తీర్చిదిద్దిన
బహుముఖప్రజ్ఞావంతుల
జ్ఞాపకాలపొరల తెరల
ఆనందోత్సాహాలడోల!
ఎక్కడుంది లోపం! ఎందుకీ శాపం!
నేటియువత ఎటుపోతుంది
తిరుగుబోతులుగా స్త్రీలపై అత్యాచారాలు
త్రాగుబోతులుగా సర్వశక్తుల్ని
నిర్వీర్యం చేస్తూ, గుండాలుగా
అసాంఘిక కార్యకలాపాలతో
సభ్యసమాజం సిగ్గుపడేలా కించపడేలా వ్యవహరిస్తుంటే
తమ నిరాసక్తతపై కినుకా
ధనలోపమా, వ్యసనదురదా
మద్యం ప్రభావమా
ఈ కాలప్రభావమా?

-జిఎస్‌కె సాయి బాబా

# అసంఘటిత రంగ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు



విజయనగరం: జిల్లాలోని అసంఘటిత రంగ కార్మికులందరూ ఈ-శ్రమ్ గుర్తింపు కార్డులను పొందాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. ఎన్నో ప్రయోజనాలు కల్గించే ఈ గుర్తింపు కార్డులను సచివాలయాలు లేదా కామన్ సర్వీసు సెంటర్ నుంచి ఉచితంగా పొందవచ్చునని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ శ్రమ్ పోర్టల్ ద్వారా యూనివర్సిల్ అకౌంట్ నంబర్ (యుఏఎన్) కేటాయించి గుర్తింపు కార్డులను జారీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 4,15,142 మందికి ఈ-శ్రమ్ పోర్టల్ ద్వారా గుర్తింపు కార్డులను జారీ చేశామని, ఇంకా సుమారు 2,50,188 మందికి జారీ చేయాల్సి ఉందని తెలిపారు. వీరంతా తక్షణమే తమ పేర్లను ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రోజువారీ కూలీలు, కళాసీలు, హమాలీలు, రిక్షా కార్మికులు, మోటారు కార్మికులు, భవన నిర్మాణం, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేసేవారు, రైతు కూలీలు, చిన్న సన్నకార రైతులు, కౌలు రైతులు, మత్స్యకారులు, వీధి వ్యాపారులు, స్వయం ఉపాధి పొందేవారు, చిన్న వ్యాపారస్తులు, జాతీయ ఉపాధిహామీ కూలీలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తూ గౌరవ భృతి పొందే అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన పథకంలో పనిచేసేవారు, దుకాణాలు, సంస్థలు, ఫ్యాక్టరీల్లో పనిచేస్తూ ఇఎస్ఐ, పిఎఫ్ సదుపాయం లేనివారు, కాంట్రాక్టు కార్మికులు, ప్రైవేటు సంస్థల్లో పని చేసేవారంతా ఈ శ్రమ్ పోర్టల్‌లో నమోదు చేసుకొని, గుర్తింపు కార్డులను పొందవచ్చునని తెలిపారు.

ఈ గుర్తింపు కార్డు కలిగిఉండి, ప్రమాద వశాత్తూ మరణించినా, శాశ్వత అంగవైకల్యం పొందినట్లయినా, వారికి కేంద్ర ప్రభుత్వం రూ.2లక్షలు ఆర్థిక సాయాన్ని అందిస్తోందని తెలిపారు. ఈ విధంగా 2022 మార్చి 31లోగా మరణించిన, శాశ్వత అంగవైకల్యం పొందిన వారి ధరఖాస్తులను, డిఆర్‌డిఏ పిడి, ఉప కార్మిక కమిషనర్, డిఎంఅండ్‌హెచ్‌ఓ, జిల్లా ఎస్‌పిలతో కూడిన కమిటీ పరిశీలించి, వాటిని అప్లోడ్ చేసే ప్రక్రియ జరుగుతోందని తెలిపారు. అదేవిధంగా ఈ శ్రమ్ గుర్తింపు కార్డు కలిగిఉన్న అసంఘటిత కార్మికులు రేషన్ కార్డు లేకపోయినట్లయితే, వెంటనే రేషన్ కార్డును జారీ చేయాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. దీని ప్రకారం జిల్లా పౌర సరఫరాల శాఖకు ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు. దీనికోసం గ్రామ సచివాలయాల ద్వారా రేషన్ కార్డులు లేని అసంఘటిత రంగ కార్మికులు, వలస కార్మికుల వివరాలను సేకరించి, పౌర సరఫరాల శాఖకు అందజేయాలని, గ్రామ వార్డు సచివాలయాల ఇన్‌ఛార్జి అధికారిని ఆదేశించామని తెలిపారు. అలాగే ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని, రేషన్ కార్డులను ఇప్పించేందుకు కృషి చేయాలని కార్మిక శాఖను ఆదేశించారు. ఈ శ్రమ్ గుర్తింపు కార్డులు కలిగి ఉన్నవారు ప్రధానమంత్రి శ్రమ యోగిమాన్‌ధన్ పథకం (పిఎంఎస్‌వైఎం) ద్వారా పించన్ సదుపాయాన్ని కూడా పొందవచ్చునని సూచించారు. బహుళ ప్రయోజనాలను కల్గించే ఈ గుర్తింపు కార్డులను ఈ-శ్రమ్ పోర్టల్‌లో తమ పేరు నమోదు చేసుకోవడానికి ఆధార్ నంబర్, ఆధార్ లింక్ అయిన సెల్ నంబరు, బ్యాంకు అకౌంట్ వివరాలను సచివాలయంలో సమర్పించి పొంద వచ్చునని తెలిపారు. ఇతర వివరాలకు కార్మిక శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను సంప్రదించాలని కలెక్టర్ కోరారు.

# ప్రజలను నమ్మించడానికి వైసీపీ మైండ్ గేమ్ - కొణతాల వెంకటరావు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్ తర్వాత తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా ప్రజల నుండి వస్తున్న స్పందన వైసిపి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత రావడంతో సొంత పార్టీ ఎంపీ ఎమ్మెల్యేలు పార్టీ శ్రేణుల్లో కూడా నిరాశ నిస్పృహలతో ఉన్నారని తెలిసి ఉత్తరాంధ్ర మాజీ సామంత రాజు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి వైసిపి సోషల్ మీడియా వచ్చే ఎన్నికల్లో ఎంపీ సీట్లు 25 కి 25 సాధిస్తామని, రాష్ట్రంలో మరోసారి అధికారం లోకి వస్తుందని, వైసీపీ శ్రేణులను నమ్మించడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు విజయసాయి రెడ్డి పై విరుచుకుపడ్డారు. ఎన్నికల దగ్గర పడుతున్న వేళ ప్రజా వ్యతిరేకతతో ఇప్పటికీ వైసీపీ గ్రాఫ్ పడిపోయి ఉన్నదని తెలుసుకొని, ఇమేజ్ బిల్డప్ కోసం ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ జగన్ రెడ్డిని నమ్మే పరిస్థితి లేదని రాష్ట్రంలో అన్ని సర్వేలు కూడా తేటతెల్లం చేస్తున్నాయని, ఇంకా ప్రజలను మోసం చేయడానికి, నిరుద్యోగ యువతను నమ్మించడానికి, విశాఖపట్నం రాజధానిగా అక్టోబర్ 23న జగన్ రెడ్డి ఋషికొండలో కాపురం పెడతారని, పరిపాలన మొదలవుతుందని చెప్పిన వారు, అంతకు ముందు పర్యాటకశాఖ అభివృద్ధి కోసమే ఋషికొండలో నిర్మాణాలు చేపట్టామని హైకోర్టుకు చెప్పిన ప్రభుత్వం నేడు సీఎమ్ఓ కార్యాలయముతో పాటు ఇతర విభాగాలు ఉంటాయని ఉదరగొడుతున్నారని, విశాఖపట్నంకు పరిశ్రమలు తరలివస్తున్నాయని, 6,500 ఉద్యోగాలు వచ్చేస్తున్నాయని, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి, కోడిగుడ్డు పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పడం విడ్డూరంగా ఉందని, విశాఖపట్నంలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ ద్వారా 13 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని, ఉద్యోగాలు రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగులందరికీ ఉద్యోగులు వస్తాయని చెప్పిన ఒక్క పరిశ్రమ కూడా రాలేదని నెలవారి సమీక్షలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఒక్క సమీక్ష సమావేశం నిర్వహించలేదని, విశాఖపట్నం వచ్చి ఇంకా ప్రజలు నమ్మించాలని జగన్ రెడ్డి చూస్తున్నారని, వై నీడ్ జగన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు ప్రజలు అర్థం చేసుకుంటున్నారని, ఇప్పటికే విశాఖపట్నంలో ఉన్న ప్రభుత్వ భూములను తాకట్టు పెట్టారని, అదానికి గంగవరం పోర్టును అమ్మి వేశారని, విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పోస్కో కంపెనీతో అవగాహన కుదుర్చుకోవడం ఇవి చాలా అన్నట్టు ఉత్తరాంధ్రలో ఉన్న ప్రజల భూములను గజినీ లాగా దోచుకోవడానికి అక్టోబర్లో ముహూర్తం పెట్టుకున్నారని వెంకటరావు మండిపడ్డారు. ఈ నాలుగున్నర సంవత్సరాలుగా చేస్తున్న పనులను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని వైసీపీకి బై బై చెప్పి సాగనంపటానికి, బంగాళాఖాతంలోకి కలిపి వేయడానికి సిద్ధంగా ఉన్నారని వెంకటరావు అన్నారు. సమావేశంలో తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి బొడ్డేడ మురళి పాల్గొన్నారు.

# వయోవృద్ధులకు రాయితీలు కల్పించాలి




అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వయోవృద్ధులకు బస్సు రైళ్లలో రాయితీలను కల్పించే చర్యలు వెంటనే చేపట్టాలని ఎఎంఎఎల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ శరగడం నూకరాజు, రిటైర్డ్ అధ్యాపకులు బుద్ధ అప్పారావు డిమాండ్ చేశారు. అనకాపల్లి జిల్లా వయోవృద్ధుల సమావేశం వ్యవస్థాపక అధ్యక్షులు కెప్టెన్ అప్పారావు అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైళు బస్సుల్లో వయోవృద్ధులకు 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వయోవృద్ధుల సంఘానికి కార్యాలయం నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని కోరారు. అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాల్లో కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో వృద్ధుల కోసం ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎస్ అప్పారావు, కాంద్రేగుల విష్ణు, కర్రి శ్రీరాములు, బుద్ధ తాతారావు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభించిన ఎంపీపీ సూరిబాబు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): మండలం మార్టూరు గ్రామ సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అనకాపల్లి మండల పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు గురువారం ప్రారంభించారు. వైద్య శిబిరం ద్వారా ప్రభుత్వ వైద్యులు అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఎంపీపీ సూరిబాబు కోరారు. జగనన్న ఆరోగ్య సురక్షలో అంగన్వాడి టీచర్స్ పెట్టిన స్టాల్స్ ను ఎంపీపీ సందర్శించారు. ఈ కార్యక్రమంలో డి డి ఎం హెచ్ ఓ, ఎంపీడీవో, ఎంఈఓ, స్పెషలిస్ట్ డాక్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్ కరణం రెవెన్యూ నాయుడు, ఎంపీటీసీ మిద్దే రామ చంద్రరావు, మకవరం సర్పంచ్ మొయ్య భవాని నూకరాజు, వైసీపీ నాయుకులు పొల్నాటి కాసుబాబు, స్కూల్ కమిటీ చైర్మన్ దట్ల ప్రకాశ్, వైస్ ప్రెసిడెంట్ బెత ప్రవీణ్, ఓమ్మి మధుబాబు, పొల్నాటి ఆనంద్, సోషల్ మీడియా బుడబండి రాజు, మిద్దె హేము, కరణం సత్యవతి, పంచాయతీ వార్డు మెంబర్లు, వాలంటీర్స్, హెల్త్ సూపర్వైజర్, సచివాలయం సిబ్బంది, గ్రామ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




## కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

**9393949347**

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

Compli

# విజయనగరం చాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గురువారం వైజాగపట్నం ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ విజయనగరం, యూత్ వింగ్ అండ్ ఉమెన్స్ వింగ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ 04 అక్టోబర్ 2023న హెూటల్ దస్పల్లాలో ప్రస్తుత పరిశ్రమతో పాటు చాంబర్ యొక్క గత & భవిష్యత్తు కార్యకలాపాలను చర్చించారు. నేడు వ్యాపార సంఘం ఎదుర్కొంటున్న దృష్టాంతం మరియు సమస్యలు/సవాళ్లు అనే అంశంపై చర్చించారు. ఈ సమావేశానికి సంయుక్తంగా సుదర్శన్ స్వామి మంగళగిరి, అధ్యక్షుడు వి సి సి ఐ మరియు ప్రకాష్ అధ్యక్షుడు విజయనగరం ఛాంబర్ అధ్యక్షత వహించారు.

ఇంటరాక్టివ్ ఫోరంలో 85 మందికి పైగా సభ్యులు పాల్గొన్నారు. కార్యదర్శి వి సి సి ఐ, ఎం డి రియాజ్ ఖాన్ - హానరరీ సెక్రటరీ వి సి సి ఐ, జీజా వల్సరాజ్ - మహిళల వింగ్ వి సి సి ఐ ప్రెసిడెంట్, సంధ్య గోడే- మహిళల వింగ్ వి సి సి ఐ వైస్ ప్రెసిడెంట్, రోహిత్ కంచర్లా - యూత్ వింగ్ వి సి సి ఐ వైస్ ప్రెసిడెంట్. ప్రకాష్ కాపుగంటి - విజయనగరం ఛాంబర్ అధ్యక్షుడు, రవ్వా శ్రీనివాస్ - విజయనగరం ఛాంబర్ కార్యదర్శి, కార్తీక్ గుడిసా - యూత్ వింగ్ విజయనగరం ఛాంబర్ అధ్యక్షుడు, వెంకన్న బాబు కేదార్సెట్టి - యూత్ వింగ్ కార్యదర్శి విజయనగరం ఛాంబర్, జ్యోతి గుడిసా - మహిళల వింగ్ ఇన్‌ఛార్జి మరియు ఛాంబర్ వైస్ ప్రెసిడెంట్, ఎపి ఛాంబర్స్ వైస్ చైర్మన్ సోభన్ ప్రకాష్ ఈ సమావేశానికి హాజరయ్యారు.

సమావేశం యొక్క లక్ష్యం వ్యాపార ఆలోచనలను మార్పిడి చేయడం మరియు రెండు జిల్లాల్లో వ్యాపార అవకాశాలను అన్వేషించడం. వి సి సి ఐ సభ్యుల కంపెనీ ప్రతినిధి విన్స్టన్ ఎస్ కే. ఆడమ్స్, వైస్ ప్రెసిడెంట్, ఫ్లూయెంట్ గ్రిడ్ పరిమితం చేయబడింది, అన్ని పరిశ్రమ కమిటీ విభాగాలు విజయనగరం వద్ద చాలా చురుకుగా నిమగ్నమైనప్పుడు - ఐటి ఉప కమిటీ అయితే - విజయనగరం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో స్థాపించబడింది మరియు విజయనగరం ను ఐటి హబ్‌గా స్థాపించే ప్రణాళిక గొప్పది. ఇది పలాసా నుండి విజయనగరం జిల్లాల వరకు భారీ సంఖ్యలో విద్యావంతులైన యువత (గ్రాడ్యుయేట్లు, ఎంసిఎ మరియు బి.టెక్ ఇన్ కంప్యూటర్ సైన్స్) ఇది విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఒక వరం వలె పనిచేయడమే కాక, ఈ ప్రాంతం యొక్క ఆర్థిక వృద్ధికి కూడా దారితీస్తుంది. మొత్తం వికేంద్రీకృత ఐటి క్లస్టర్‌ను స్థాపించవచ్చు, అందువల్ల మొత్తం ఆంధ్రప్రదేశ్ జిడిపికి దోహదం చేస్తుంది. సంబంధిత వాటాదారులతో ఈ జిల్లాల సర్వే చేసిన తరువాత ఒక వివరణాత్మక ప్రణాళికను రూపొందించవచ్చు మరియు గౌరవప్రదమైన ఐటి మంత్రికి మరియు తరువాత వారి పరిశీలన కోసం మా గౌరవనీయ ముఖ్యమంత్రికి సమర్పించవచ్చు. 1931 లో స్థాపించబడిన వి సి సి ఐ మరియు 1947 లో స్థాపించబడిన విజయనగరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రీ మధ్య ఈ భాగస్వామ్యం దాని సభ్యుల వ్యాపారాలను మరియు మన దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని ముందుకు నడిపించడంలో చాలా దూరం వెళుతోంది.

ఛాంబర్ యూత్ వింగ్ మరియు ఉమెన్స్ వింగ్ రెండూ వారి వ్యక్తిగత వ్యాపార కార్యకలాపాలు మరియు ఛాంబర్ కార్యకలాపాలపై సమూహ చర్చలు జరుపుతాయి. మహిళల వింగ్ గ్రూపుకు జీజా వల్సరాజ్ - వి సి సి ఐ ఉమెన్స్ వింగ్ ప్రెసిడెంట్ మరియు యూత్ వింగ్ గ్రూప్ నేతృత్వంలో రోహిత్ నేతృత్వంలో ఉన్నారు.

కంచర్ల వి సి సి ఐ యూత్ వింగ్ వైస్ ప్రెసిడెంట్. భవిష్యత్ సంఘటనల కోసం ఆహ్వానాలను విస్తరించడంపై వారు చర్చలు జరిపారు.

సంయుక్త సారాంశం సమావేశంతో సుదర్శన్ స్వామి మంగళగిరి, అధ్యక్షుడు వి సి సి ఐ మరియు ప్రకాష్ విజయనగరం ఛాంబర్ ఈ పరస్పర చర్యను ముగించారు.

వి సి సి ఐ ప్రెసిడెంట్ మరియు అతని బృందం వి సి సి ఐ తరపున విజయనగరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ యొక్క ఆఫీసర్ బేరర్‌కు వారి ప్రశంసల మెమెంటోలను అప్పగించారు. ఈ సందర్భముగా రియాజ్ ఖాన్ కోశాధికారి వి సి సి ఐ కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ వారి వితరణ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 17వ వార్డు ఆదర్శ నగర్ గ్రామానికి చెందిన ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగారాము 32వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వచించబడ్డాయి. అందులో భాగంగా పేదల కొరకు అనేక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగారాము తన సొంత నిధులతో రోడ్డుపైన నివాసం ఉంటున్న వారికి రగ్గులు మరియు ఆహారం అందించడం జరిగింది మరియు ఆదర్శ నగర్‌లో ఉంటున్న వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగారాము మాట్లాడుతూ ఈ జీవితంలో సంపాదించిన ధనం మరుజన్మలో పనికిరాదు. కానీ ఈ జన్మలో చేసుకున్న పుణ్యం జన్మ జన్మలకు పనికి వస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శనగర్ హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గంగారాము తనయుడు ఋత్విక్ అనీష్, వైస్ చైర్మన్ రాగతి రామకృష్ణ, డీజే రాము, జనార్ధన్, హేమరావు మరియు సత్యనారాయణ పాల్గొన్నారు

# ఏపీయూడబ్ల్యూజే సంఘ అభివృద్ధికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలిసికట్టుగా కృషి చేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ఏపీడబ్ల్యూజే అనకాపల్లి ప్రెస్ క్లబ్ పటిష్టతకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కలసికట్టుగా కృషి చేయాలని సంఘ నాయకులు పిలుపునిచ్చారు.

స్థానిక జార్జ్ క్లబ్ ఆవరణలో సోమవారం అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఎలక్ట్రానిక్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు పెంటకోట జోగినాయుడు, అనకాపల్లి ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు ఏ.జగదీష్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి అళ్ల వెంకట అప్పారావు, ఏపీడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దాల రాంబాబు తదితరులు మాట్లాడుతూ అందరం కలసి ముందుకు వెళ్దామని మన సంఘ విశిష్టతను తెలియజేసే విధంగా మన పనితనం ఉండాలన్నారు. అనంతరం అనకాపల్లి ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి అల్ల వెంకట అప్పారావు ప్రకటించారు. అనకాపల్లి ఎలక్ట్రానిక్ ఛానెల్ అధ్యక్షులుగా శిలపరశెట్టి ప్రసాద్ (టీవీ5), ప్రధాన కార్యదర్శిగా బొట్ట శ్రీనివాసరావు (10టీవీ), ఉపాధ్యక్షులు భీమరశెట్టి నూకేశ్వరరావు (టాప్ తెలుగు న్యూస్), కార్యనిర్వాహక కార్యదర్శి ఎం శ్రీనివాసరావు (డి.డి.న్యూస్), కోశాధికారి కే. గంగరాజు (వన్ తెలుగు న్యూస్), కార్యవర్గ సభ్యులుగా పీలా శ్రీనివాసరావు (టూత్ న్యూస్), డి. కృష్ణ(ఎం టి.వి.), శ్రీనివాసరావు (డి.డి. న్యూస్) లను ప్రకటించి వారికి కమిటీ అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాసరావు, నూకేష్ తదితరులు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం ఇచ్చిన సభ్యులకు, సంఘ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. సంఘ పటిష్టతకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా సీనియర్ జర్నలిస్టులు కె బానోజీరావు, వీడివి కొండల రావు, వై.వి రమణాజీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ సీఐ మోహన్ రావును ఘనంగా సత్కరించిన వినాయక కమిటీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక వన్ వే ట్రాఫిక్ డౌన్లో ఏ వన్ కింగ్స్ సభ్యులు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దాడి మోహన్ రావు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సీఎం మోహన్ రావు చేతుల మీదుగా ఐదు కేజీల లడ్డును స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ సందర్భంగా సిఐ మోహన్ రావు మాట్లాడుతూ కాంస్య విగ్రహంలా వినాయక మట్టి ప్రతిమను రూపొందించిన శిల్పి కోడూరు సాయితేజను అభినందించారు. వినాయక మండపానికి వచ్చిన సిఐ మోహన్రావును ప్రముఖ వ్యాపారస్తులు మల్ల జగ్గప్పారావు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ మద్దాల కృష్ణారావు, కార్యక్రమం ఆర్గనైజర్లు ముద్దుర్తి భాను, కాండ్రేగుల రాజు, కరుణాకర్, వాసు, భాస్కర్, కుంచా చిన్ను తదితరులు పాల్గొన్నారు.



# జీ తెలుగులో తెలుగు మీడియం ఐస్కూల్, అక్టోబర్ 8న సీరియల్ జాబిల్లి కోసం ఆకాశమల్లే, అక్టోబర్ 9న ప్రారంభం!




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీ తెలుగులో ఇదివరకెన్నడూ లేని విధంగా సరికొత్త కాన్సెప్ట్ టెలివిజన్ రంగంలో విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టబోతోంది. తెలుగు భాష, సంస్కృతి సంప్రదాయాలను బోధిస్తూనే కడుపుబ్బా నవ్వించేందుకు 'తెలుగు మీడియం ఐస్కూల్' అనే విభిన్నమైన నాన్ ఫిక్షపాషోతో మీ ముందుకు రాబోతోంది. అంతేకాదు, పుట్టుకతోనే కష్టాల పాలైన ఓ యువరాణి కథతో జాబిల్లికోసం ఆకాశమల్లె అనే సరికొత్త సీరియల్ని కూడా అందిస్తోంది. బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ ముఖ్య అతిథిగా ప్రారంభం కానున్న తెలుగు మీడియం ఐస్కూల్ అక్టోబర్ 8 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, అదేవిధంగా జాబిల్లి కోసం ఆకాశమల్లె అక్టోబర్ 9 నుంచి సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 2 గంటలకు, మీ జీ తెలుగులో పారంభం కానున్నది.

తెలుగు మీడియం ఐస్కూల్ షో ఒక వినూత్నమైన కాన్సెప్ట్ రాబోతోంది. ఇందులో ఎనిమిది మంది తెలుగు మెంటర్స్, తెలుగు భాషపై ఏమాత్రం అవగాహనలేని ఎనిమిది మంది విదేశీ పోటీదారులకు తెలుగు భాషను బోధించే కార్యక్రమం ఉంటుంది. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనేవారు భాషలోని మెళకువలు నేర్చుకోవడానికి చేసే ప్రయత్నం ప్రేక్షకులను తప్పకుండా ఆకట్టుకోవడంతో పాటు అంతులేని వినోదాన్ని పంచుతుంది. అప్పారావు, మహేష్ విట్టా, గోమతి, అరియానా, యష్మీ, ఫైమా, భద్రం, రంగస్థలం మహేష్ వంటి పాపులర్ తెలుగు కమెడియన్లు మెంటర్స్ జాబితాలో ఉన్నారు.

ఎనర్జిటిక్ యాంకర్ రవి, పండు బాబాయ్, అబ్బాయిలుగా గ్రాండ్ ఎంట్రీ ఇవ్వడంతో ప్రారంభమయ్యే లాంచ్ ఎపిసోడ్ బాలీవుడ్ బ్యూటీ సన్నీ లియోన్ సెన్సేషనల్ ఎంట్రీతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేస్తుంది. . ఇక, అన్నింటికంటే హైలెట్ ఏంటంటే.. సన్నీ లియోన్ అచ్చ తెలుగులో మాట్లాడటం. ఈ లాంచ్ ఎపిసోడ్లో ప్రముఖ సింగర్ మనో కూడా భాగం కానున్నారు. ఈ అద్భుతమైన ప్రయాణం ప్రతి ఒక్కరికీ తమ స్కూలే సిని గుర్తుచేస్తుందనడం అతిశయోక్తి కాదు!

ఈ సందర్భంగా సన్నీ లియోన్ మాట్లాడుతూ 'జీ తెలుగుతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగు భాష గురించి తెలుసుకోవడం, తెలుగులో మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది. ఎంతో ఆహ్లాదభరితంగా సాగిన ఈ కార్యక్రమాన్ని చూసేందుకు నేనూ




ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని తెలిపారు.

ఆసక్తికర కథాంశంతో అద్భుతమైన నటీనటులతో రానున్న జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ జీ తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. హార్యంక రాజవంశం యువరాణిగా పుట్టి గూడెంలో పెరిగిన ఓ అమ్మాయి కథతో రూపొందుతున్న సీరియల్ జాబిల్లి కోసం ఆకాశమల్లె. పుట్టుకతోనే తండ్రికి దూరమై తన గుర్తింపును కోల్పోయిన యువరాణి జాబిల్లిని నారాయణమ్మ చేరదీసి పెంచుతుంది. తనను పెంచిన కుటుంబానికి కృతజ్ఞతగా ఉంటూనే తన పుట్టుక గురించి తెలుసుకునే ప్రయత్నం చేస్తుంది. జాబిల్లికి తన గతం ఏంటో తెలుస్తుందా? తెలియాలంటే ఈ సోమవారం నుంచి ప్రసారమయ్యే జాబిల్లి కోసం ఆకాశమల్లె సీరియల్ తప్పకుండా చూడాల్సిందని సన్నీలియోన్ తెలిపారు.

రాజేశ్వరీ విలాస్ కాఫీ క్లబ్ మధ్యాహ్నం 12 గంటలకు, మావారు మాస్టారు. సాయంత్రం 4 గంటలకు ప్రసారమవుతాయి.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

“ఫిట్ ఎర్లీ” మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన “ఫిట్ ఎర్లీ” విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కం మైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం



ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa,
Street No 16,
Amberpet, Hyderabad - 500013,
Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Simhachalam : Cell: 96660 15921, Pardwada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8885687610, VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676